నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

పరీక్ష కేంద్రాలను కలెక్టర్ తనిఖీ



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

పది తరగతి పరీక్షల లో భాగంగా శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మోడ్రన్ హై స్కూల్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల, షాషాబ్ గుట్ట,మెట్టు గడ్డలో ఏర్పాటు చేసిన పది తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, శనివారం పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని చీఫ్ సూపరింటెండెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదని చెప్పారు.పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని,పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు : పదో తరగతి పరీక్షల దగ్గర కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. శనివారం రెండో రోజు, పోలీస్ లైన్ హై స్కూల్, అపెక్స్ హైస్కూల్ తక్షశిల హై స్కూల్ పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సజావుగా నిర్వహణ కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్ష కేంద్రాల వద్దకు ఇతర వ్యక్తులను ఎవరిని రానివ్వకుండా పోలీసులు మెగా ఉంచామని తెలిపారు.పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షలు ముగిసే అంతవరకు జిరాక్స్ సెంటర్ లని మూసి వేసే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు ఎక్కడ కూడా మైక్ సౌండ్లు లేకుండా అనుమతులు నిరాకరించామన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి: సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మిక వర్గ అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మల్లికార్జున చౌరస్తాలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ వెళ్ళిన కార్మికుల అరెస్టుల చేయడం అందరూ ఖండించాలన్నారు. భవన, హమాలి, ట్రాన్స్పోర్ట్, బీడీ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ పిలుపునిచ్చింది అన్నారు. కానీ ప్రభుత్వం మహాధర్నా కార్యక్రమానికి వెళ్లనీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడ జిల్లాల్లో అరెస్టు చేసిందని తెలిపారు. చివరికి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వాన్ని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతించలేదని అన్నారు, భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఖర్చు చేస్తామని,హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఉచిత బస్సు ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇస్తామని, బీడీ కార్మికులకు 4000 భృతి చెల్లిస్తామని తదితర అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందన్నారు.వర్గం కొత్త కోరికలు కోరడం లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. హామీలను అమలు చేయలేని ప్రభుత్వం,సమస్యలను పరిష్కరించాలని పోరాడుతుంటే కార్మికుల ఇళ్ళకు వెళ్ళి అర్థరాత్రి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి ఇచ్చిన హామీల అమలు చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్మికులతో సిద్ధమవుతారని హెచ్చరించారు. లికార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ జి రాజ్‌కుమార్,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎర్ర నర్సింలు,భూదేవి, లక్ష్మమ్మ ,జ్యోతి ,వెంకటమ్మ, భీమామ్మ,శాంతమ్మ, యాదమ్మ,నరేష్,సురేష్, హనుమంతు ,యాదయ్య, శంకర్ ,నర్సింలు,తదితరులులి పాల్గొన్నారు

టీడీసీఏ , ఏవైసీఏ క్రికెట్ టోర్నీకి ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపిక

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



ఈనెల 24 నుంచి 31 వరకు శంషాబాద్ తొండుపల్లిలో జరిగే తెలంగాణ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ (రూరల్), అమెరికన్ యూత్ క్రికెట్ అకాడమీ అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ కు, ఉమ్మడి జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు టీడీసీఏ ఉమ్మడి జిల్లా కన్వీనర్ నవీన్ కుమార్ వెల్లడించారు. శనివారం జిల్లా కేంద్రంలోని బ్రదర్ హుడ్ క్రికెట్ అకాడమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అండర్-17 క్రికెట్ టోర్నీకి మహ్మద్ సోహైల్ (షాద్ నగర్), దక్ష్ పాటిల్ (మహబూబ్ నగర్), విరాట్ కుమార్ (భూత్పూర్), సంజునాయక్ (అచ్చంపేట) రవితేజ (వనపర్తి) ఎంపికైనట్లు తెలిపారు. వీరు టీడీసీఏ రూరల్ వారియర్స్ జట్టు తరపన అమెరికన్ జట్టుతో తలపడుతారని అన్నారు. 50 ఓవర్ల మ్యాచ్ లు జరుగుతాయని తెలిపారు. టీడీసీఏ గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న శంషాబాద్ మండలం తొండుపల్లిలోని ఎంపీఎస్ మైదానంలో అండర్-17 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, 31వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. టీడీసీఏ రూరల్ వారియర్స్ జట్టు మేనేజర్ గా శ్రీనివాస్ రెడ్డి ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రదర్ హుడ్ క్రికెట్ అకాడమీ కోచ్ ఎండి. రియాజుద్దీన్, టీడీసీఏ సభ్యులు సవాజ్ షా , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం చారిత్రాత్మకమని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ విభాగం చైర్మన్ ఎం.సాయిబాబా అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషనన్ ను ఏర్పాటు చేసి బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలుచేసి తీరుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీ సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రూ.40వేల కోట్లు కేటాయించడం హర్షనీయమని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా ఇన్ని నిధులు కేటాయించలేదన్నారు. మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ దళితవర్గాల పక్షపాతి అని మరోసారి నిరూపితమైందన్నారు. సమావేశంలో ఆయా మండలాల ఎస్సీసెల్ అధ్యక్షులు బాలయ్య (మహబూబ్నగర్), ఎండి నాగరాజు (కోయిలకొండ), నర్సింలు (భూత్పూరు), హనమంతు (అడ్డాకుల), ఎ.శేఖర్ (హన్వాడ), రాము (దేవరకద్ర), నాయకులు రామాంజనేయులు, గోపాల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పై అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవాబుపేట మండల సోషల్ మీడియాలో వివిధ వాట్స్ ఆప్ గ్రూప్సలలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిపై కొందరు వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తూ ఎమ్మెల్యే ఇమేజ్ ను డ్యామేజ్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ యువత అధ్యక్షుడు నీలకంఠం ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్లో ఎస్సై విక్రమ్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లి నరసింహులు ముంత నరసింహులు ఎరుకలి రాము వెంకటేష్ వెంకటేష్ యాదవ్ మచ్చేంద్ర తదితరులు ఉన్నారు.

చి'వరి'కి పశువుల మేతగా..

ఓ వైపు భూగర్భ జలాలు అడుగుంటుతుండగా.. మరోవైపు అధికారుల నుంచి సరైన ప్రణాళిక లేక సాగునీరందక వరి పైర్లు ఎండిపోతున్నాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన పొలాలను చివరకు పశువులకు మేతగా వదిలేయాల్సిన దుస్థితి ఏర్పడింది. పంటలు తడారి ఎండు దశకు చేరుకున్నాయి. ఇప్పటికే కొన్ని ప్రాంతాలలో వరి, కూరగాయలు, పండ్ల తోటలను పశువుల మేతకు వదిలిపెట్టారు. ఒక వైపు రిజర్వాయరులో నీళ్లు ఉన్నా.. విడవని దయనీయ స్థితి, మరోవైపు కాల్వలు పూర్తికాక పంట పొలాలకు నీరు అందకపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం వల్ల వందలాది బోరు బావులు డ్రైగా మారాయి.

- పడిపోయిన భూగర్భ జలాలు.. ఎండుతున్న పంటలు
- డ్రైగా మారుతున్న బోరు బావులు
- పెద్దగుడెంలోనే వట్టిబోయిన 300 బోరు బావులు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వనపర్తి జిల్లా పెద్దగుడెం తండాలోనే 300 బోరు బావులు వట్టిపోయాయి. దీంతో వందల ఎకరాల్లో వరి, మక్క, వేరుశనగ, కూరగాయలు, పండ్లతోటల వంటి పంటలు ఎండిపోతున్నాయి. జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించి ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు మాత్రం ముందు జాగ్రతతో ఆరుతడి పంటలు వేసుకొని పంటలను కాపాడుకోవాలని ఇప్పుడు చెబుతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి వరి, వేరుశనగ, మొక్కజొన్న పంటలను రైతులు సాగు చేశారు. రిజర్వాయర్లలో నీళ్లు ఉన్నా.. పంట పొలాలకు నీటిని వదలడం లేదు. వరి పొట్ట దశలో నీటిని వదలకపోవడం వల్ల ఎండిపోతున్నాయి. హన్వాడ మండలం యారోనిపల్లిలో బాలకిష్టయ్య ఎకరం వరి, మరో అరెకరంలో వంకాయ, టమాట, పాలకూర సాగు చేశారు. కోయిల్‌సాగర్ నీటిని వదలకపోవడం వల్ల పంట పూర్తిగా ఎండిపోయింది. అదే గ్రామానికి చెందిన వెంకటయ్య 2 ఎకరాలలో వరి, విష్ణువర్ధన్‌రెడ్డి రెండు ఎకరాలలో వరి, గోపాల్‌రెడ్డి పశుగ్రాసం కోసం వేసుకున్న ఎకరం, కటికె నర్సింహ సాగు చేసిన ఐదు ఎకరాలు పూర్తిగా ఎండిపోయింది. తిరుమలగిరికి చెందిన రాకమయ్య, రెండున్నర ఎకరాలు, బలిజ రామలింగం 2.20 ఎకరాలు పూర్తిగా కుల్లారి పోయింది. ఇలా రైతులందరి పంటలు కండ్లముందే ఎండిపోతుంటే ఏమీ చేయలేని దయనీయ స్థితిలో కొటు విం ట్టా డం తుం న్నా రు. కోయిల్‌సాగర్ కాల్వలకు నీటిని వదిలితే ఈ పంటలు చేతికి వచ్చేవని రైతులు అంటున్నారు. వనపర్తి మండలం పెద్దతండాలో 400 గిరిజన కుటుంబా లుంటాయి. ఈ గ్రామంలో 500 బోరు బావులుంటాయి. ఒక్కో రైతు రెండు, మూడు బోర్లు తవ్వారు. నాలుగు వందల బోరు బావులకు ప్రస్తుతం 10 మాత్రమే దారం పోగులాగా నీటిని పోస్తున్నాయి. మిగతా బోరు బావులు పూర్తిగా డ్రై అయ్యాయి. ఈ గ్రామంలో 150 ఎకరాలలో వరి, 100 ఎకరాలలో ఇతర పంటలు సాగు చేశారు. ఇవి నీరందక పూర్తిగా ఎండిపోయాయి. పెటు ్బడులు సైతం చేతికి రాక అప్పుల పాల య్యామని గిరిజనులు రోది స్తున్నారు. మదునాపూర్, శాఖాపూర్ గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.జూరాల చివరి ఆయకట్టు అయిన చిన్నంబావి, వీపనగండ్లలోనూ.. సాగునీటి ఎద్దడి ఏర్పడింది. వారబందీ వల్ల చివరి ఆయకట్టుకు నీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పెద్దతండాలో నార్యా నాయక్ 2 ఎకరాలు, జీవుల నాయక్ 3 ఎకరాలు, దేన్యా నాయక్ 2 ఎకరాలు, శంకర్‌నాయక్ 2 ఎకరాలు, బీముడు ఇలా 250 ఎకరాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెద్దతండాలో కేఎల్ఐ నీటి కాల్వలను తవ్వారు. పెద్దగుడెం శివారు ఫల్గు దగ్గర ఫారెస్టు అధికారులు అనుమతులు లేవని నిలిపేశారు. దీంతో ఈ ప్రాంతానికి కాల్వల ద్వారా సాగునీరు రాక పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఈసారి రికార్డు స్థాయిలో పంటలను సాగు చేశారు. వనపర్తి జిల్లాలో 1,23,450 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 2,12,564 ఎకరాలను సాగు చేశారు. గద్వాలలో 80987 వేల ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 46470 ఎకరాలు, నారాయణపేటలో 45679 ఎకరాలలో వివిధ రకాల పంటలను సాగు చేశారు. అయితే, సాగునీరందక అధికారిక లెక్కల ప్రకారం ఇప్పటికే లక్ష ఎకరాలలో వరి, మక్క, వేరుశనగ, ఇతర కూరగాయల పంటలు నష్టపోయారని తెలుస్తోంది. సాగు అంచనాలను తయారు చేసి రిజర్వాయర్ల నుంచి నీటిని వదలాల్సి ఉంది. కానీ, పొదుపు చర్యల పేరుతో సాగునీటిని వదలకపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయి. మరో వారం రోజుల్లో పంట నష్టం పెరిగే అవకాశాలున్నాయని రైతు సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





పడిపోతున్న భూగర్భ జలాలు

గతేడాది కంటే ఈసారి భూగర్భ జలాలు అత్యధిక స్థాయిలో పడి పోతున్నాయి. ఉమ్మడి జిల్లాలో గతేడాది 2 మీటర్లలో భూగర్భ జలాలు ఉండగా.. ఈసారి 5.8 మీటర్లకు పడి పోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 4.8 మీటర్లకు పడిపోయాయి. వనపర్తి జిల్లాలో 5.9, మహబూబ్‌నగర్‌లో 6 మీటర్లు, నారాయణ పేటలో 7, గద్వాలలో 5.4 మీటర్లకు పడి పోయాయి. ఎండలు ముదురు తున్నా కొద్ది భూగర్భ జలాలు పడిపోయి బోరు బావులు వట్టి పోతున్నాయి.

పంటలను రైతులే కాపాడుకోవాలి..

సాగు చేసుకున్న పంటలను రైతులే కాపాడుకోవాలి. మొత్తం సాగులో కొంత భాగానికి నీటిని పెట్టాలి. మొత్తానికి నీరు ఇస్తే.. పంట పూర్తిగా దెబ్బతినే అవకాశాలున్నాయి. జరిగిన నష్టాన్ని అంచనా వేశాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే నివేదిక అందజేస్తాం. ప్రభుత్వం నిర్ణయం మేరకు సహాయం అందుతుంది.

గోవిందరాజులు, డీఏఓ వనపర్తి

నీళ్లు ఉన్నాయని హైదరాబాద్ నుంచి వచ్చాం..

ఇక్కడ కాల్వలు వస్తున్నాయని మేము ఆటో వృత్తిని వదిలి గ్రామానికొచ్చాం. పంటలు సాగు చేశాం. వరి పంట వేశాం. ఇప్పుడు సాగునీరు లేక పంట పూర్తిగా ఎండి పోయింది.ప్రభుత్వం మాకు ఆర్థిక సహకారం చేయాలి.

శాంతమ్మ, మహిళా రైతు, పెద్దగూడెం తండా

సాగు నీరు పంటలు ఎండుతున్నాయి

రెండు ఎకరాలు వరి సాగు చేశాను. బోరు బావి ఎండిపోయి నీరు లేక పంట ఎండిపోయింది. ఆరుగాలం కష్టం చేసి సాగు చేసిన పంట కండ్ల ముందే పశువులకు వదిలిపెట్టాం. ప్రభుత్వం ఆదుకోకపోతే మేము బతికేదెట్లా?

- దేన్యా నాయక్, పెద్దతండా, వనపర్తి జిల్లా

నష్టపోయిన ప్రతి ఎకరాకూ రూ.25వేలు ఇవ్వాలి.

పెద్దతండాలో సాగు చేసిన వరి పంట పూర్తిగా దెబ్బతిన్నది. అక్కడికి కేఎల్ఐ కాల్వ వచ్చి ఉంటే ఈ నష్టం జరిగేది కాదు. ప్రభుత్వం బాధ్యత వహించి దెబ్బతిన్న ప్రతి ఎకరాకూ రూ.25వేలు ఇవ్వాలి. ఇప్పటికే 150 ఎకరాలకు పైగా దెబ్బతిన్నది. మరో వారం రోజుల్లో మరిన్ని ఎకరాల్లో పంట ఎండిపోయే అవకాశం ఉంది. పాలకులు ముందస్తు చర్యలు తీసుకుంటే రైతులు నష్టపోయేవారు కాదు. ఇప్పటికైనా ప్రభుత్వం సహాయక చర్యలు తీసుకోకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు.

ఎండీ.జబ్బార్, రైతు సంఘం నాయకులు, వనపర్తి

భూగర్భ జల వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భూగర్భ జల వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.శనివారం జిల్లా భూగర్భ జలవనరుల శాఖ ఆధ్వర్యం లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలోలిప్రపంచ జలవనరుల దినోత్సవం 2025 సందర్భంగా ఎంపిడి. ఓ.లు,తహశీల్దార్ లు,ఎం.పి. ఓ.లకు నిర్వహించిన వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం హిమానీనదాల సంరక్షణ అనే అంశంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. .ప్రపంచ నీటి దినోత్సవం లో భాగంగా భూగర్భ జలాలు వెలికితీత నియమాలు -202,3 నీటి సంరక్షణ , స్థిరమైన నీటి నిర్వహణ ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడానికి వివిధ వాటాదారులు, అధికారులు సభ్యులను ఒకచోట చేర్చి వర్క్ షాప్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిత్య జీవితంలో నీరు ప్రముఖ పాత్ర పోషిస్తుందని,భూగర్భ జలాలు తగ్గడం తో పంటలు ఎండిపోవడం,త్రాగు నీటి సమస్య వస్తుందని అన్నారు.పూర్వం రాజ్యాధికారం, సామ్రాజ్య విస్తరణ కోసం యుద్ధాలు జరిగేవని,రానున్న రోజుల్లో నీటి కోసం యుద్ధాలు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతు న్నారని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ భూగర్భ జలాలు ప్రాధా న్యత గురించి వివరిస్తూ భూగర్భ,ఉపరితల జలాల వెలికి తీత,వాడకం నియంత్రణకు,జల సంరక్షణ, వృక్షాలు రక్షణ,భూమి,పర్యావరణ సంరక్షణకు భూగర్భ జల వన రుల శాఖ వనరుల శాఖ అభిప్రాయం తీసుకుని రిజిస్ట్రేషన్ వేస్తారని అన్నారు. రిగ్ లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు. మౌలిక వసతులు,ప్యాకేజీ డ్రింకింగ్ వాటర్, పరిశ్రమలు,బల్క్ వాటర్ ట్యాంకర్, మైనింగ్ ప్రాజెక్ట్ లు టి.జి.వాల్టా చట్టం ప్రకారం భూగర్భ జల వనరుల శాఖ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసు కోవాలన్నారు భూగర్భ జల వనరుల శాఖ డి.డి. రమా దేవి మాట్లాడుతూ నీటి వెలికితీత నియమాలు, నిర్వ హణ, ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. నీటి వనరులు వృక్షముల పరిరక్షణ మరియు భూగర్భ, భూ ఉపరితల నీటిని సమర్థవంతంగా వినియోగించుట ద్వారా భూమి జలవనరుల పర్యావరణ ధ్యేయంగా చట్టం - రూపొందించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర భూగర్భ జల శాఖ భూగర్భ జలాల వెలికి తీతకు సంబంధించిన విధి విధానాలను పరిష్కరి ంచేందుకు నోడల్ డిపార్ట్‌మెంట్‌గా నియమించబడింధని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డి.ఓ నర్సింహులు, డిఎఫ్. ఓ సత్య నారాయణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్, డి.పిఆర్ఓ శ్రీనివాస్, భూగర్భ జల శాఖ జియాలజిస్ట్‌లు లావణ్య.,ధీరజ్‌కుమార్, ద్వారకానాథ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆస్పత్రి,పోలీస్ స్టేషన్ ముందు బంధువుల ఆందోళనలు





మహబూబ్‌నగర్ : పాలమూరు యూనివర్సిటీలో పనిచేస్తూ సెంట్రీ కార్మికుడు మృతి చెందడంతో బంధువులు రూరల్ పోలీస్ స్టేషన్ ముందు కార్మికుడి కుటుంబానికి కాంట్రాక్టర్ నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనకు దిగారు.వైద్యం వికటించి యువకుడి మృతి,వైద్యుల నిర్లక్ష్యమే కారణ మంటూ ఆస్పత్రి ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన చేశారు.ఈ రెండు సంఘటనలు శనివారం జిల్లా కేంద్రంలో జరిగినవి. పాల మూరు వెలుగు, మహబూబ్ నగర్ జనరల్ ఆసుపత్రిలో వైద్యం వికటించి యువకుడు మృతి చెందిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది, వివరాల్లోకి వెళ్తే జడ్చర్ల పాత బజారుకు చెందిన రవీంద్ర 24 అనే యువకుడు పొలం విషయంలో తగాధపడి పారా సెటమిల్ టాబ్లెట్లను అధిక మోతాదులో తీసుకున్నాడు, అయితే కుటుంబ సభ్యులు గమనించి యువకుడిని హుటాహుటిన నిన్న రాత్రి పాలమూరు జనరల్ ఆసుపత్రికి తీసుకొచ్చారు, అయితే విధుల్లో ఉన్న డాక్టర్లు యువకుడిని పరిశీలించి వైద్యం అందించారు, అయితే ఆసుపత్రిలో ఇంజక్షన్లలు లేవని బయటి నుంచి తీసుకురావాలని కుటుంబ సభ్య లకు సూచించారు, అయితే కుటుంబ సభ్యులు డాక్టర్ రాసిచ్చిన ఇంజక్షన్ బయటి నుంచి తీసుకొచ్చి వైద్యులకు ఇచ్చారు. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే యువకుడు శ్వాస ఆడక ఇబ్బంది పడ్డాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు, అయితే శనివారం మధ్యాహ్నం యువకుడు చనిపో యినట్టు డాక్టర్లు కుటుంబ సభ్యులకు వెల్లడించారు, దీంతో కుటుంబ సభ్యులు విద్యార్థి సంఘాల నాయకులు ఆస్పత్రి ఎదుట బైఠాయించి ఆందోళన చేశారు. అయితే ఇంజక్షన్ వికటించడం వల్లే యువకుడు చనిపోయాడని దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని వెంటనే ఆసుపత్రిలో చికిత్స చేసిన డాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, సంఘ టన స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులను విద్యార్థి సంఘాల నాయకులను సర్ది చెప్పే ప్రయత్నం చేశారు, ఈ సందర్భంగా టూ టౌన్ సీఐ ఎజాజుద్దీన్ మాట్లా డుతూ యువకుడి చనిపోయిన ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తా మని సీఐ వెల్లడించారు, పాల మూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం గాజులపేటకు చెందిన చక్కని రమేష్ సెంట్రింగ్ పని చేస్తూ కిందపడి చనిపోయారు. కాంట్రాక్టర్ తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే కార్మికులు చనిపోయాడని కుటుంబ సభ్యులు రూలర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. పోలీసులు కలుగజేసుకొని కేసు నమోదు చేసి విచారణ చేస్తామని తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా: ఎమ్మెల్యే

నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని నల్లకుంట చెరువు కబ్జా విషయంలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావా వేస్తానని, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. నల్లకుంట ఎఫ్.టీ.ఎల్ పరిధిలో జరిగిన భూ కబ్జాపై వెంటనే చర్యలు తీసుకొని ఆక్రమణలను తొలగించాలంటూ గత ఏడాది సెప్టెంబర్ మాసంలో నీటిపారుదల శాఖ అధికారులను తాను ఆదేశించానని చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో సాక్ష్యాన్ని కూడా మీడియాకు విడుదల చేసారు.జడ్చర్ల పట్టణంలోని బాదేపల్లి 14వ వార్డు పరిధిలో ఉన్న నల్లకుంట చెరువులో భూకబ్జా జరుగుతోందని ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సోదరుడు, ఆయన అనుచరుల ప్రమేయం ఉందంటూ కొంత మంది మీడియా, సోషియల్ మీడియా వేదికగా చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని శనివారం విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. గత ఏడాది సెప్టెంబర్ 9న చంద్రా గార్డెన్స్ లో తాను మీడియా సమావేశం నిర్వహించిన సమయంలోనే నల్లకుంట చెరువులో భూకబ్జా విషయం తన దృష్టికి రాగా, కబ్జాలకు పాల్పడింది ఎవరైనా వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమీషనర్, పోలీసుల సహాయంతో నల్లకుంట చెరువు ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆ సమయంలో అక్కడే ఉన్న ఇరిగేషన్ ఇఇ కృష్ణమోహన్ ను తాను ఆదేశించానని, దీనికి మీడియా ప్రతినిధులే సాక్ష్యమని వివరించారు.

ఆక్రమణలను తొలగిస్తాం: ఇరిగేషన్ డిఇఇ

న్యాయపరమైన వివాదాల కారణంగానే నల్లకుంట చెరువులో ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందని ఇరిగేషన్ శాఖ డీఈఈ కృష్ణ ఈ సందర్భంగా చెప్పారు. ప్రస్తుతం న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయిన నేపథ్యంలో నల్లకుంటలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించాల్సిందిగా మున్సిపల్ కమీషనర్, జడ్చర్ల ఎమ్మార్వోలకు లేఖలు రాశామని వెల్లడించారు.రికార్డుల ప్రకారం నల్లకుంట 10 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం 7 ఎకరాలే మిగిలి ఉందన్నారు. ఈ 7 ఎకరాలలోనూ సంధ్యారాణి ఇతరులు 2 ఎకరాల్లో కబ్జా చేసి, అక్కడి భూమిలో మొరంనింపి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టారని చెప్పారు. ఈ విషయంగా రెండు సార్లు హైకోర్టులో కేసులు వేయడంతో ఆక్రమణల తొలగింపు ఆలస్యమైయిందని తెలిపారు. అయితే ఇటీవల ఈ కేసులో తీర్పు వెలువరించిన న్యాయస్థానం ఎఫ్.టీ.ఎల్ పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించడానికి అనుమతించిందని వివరించారు.

ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ డెస్క్

జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని నవాబుపేట మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం హెచ్చరించారు.ఎమ్మెల్యే ఇంట్లో కుర్చీలు, ఫర్నిచర్ గురించి సోషల్ మీడియాలో వస్తున్నటువంటి వార్తలపైన స్పందిస్తూ,ఎమ్మెల్యే కుటుంబం పూర్వకాలం నుంచి సంపన్న కుటుంబం వారిది. వేల ఎకరాలు, వేల పశుసంపద,వేల వృక్ష సంపద కలిగిన సంపన్నమైన కుటుంబం వారిది అని అన్నారు. ఎమ్మెల్యే పదవి వచ్చిన తర్వాత సంపాదించింది కాదు ఈ సంపద అంతా రాజకీయాల్లోకి వచ్చింది పేద ప్రజలకు సేవ చేయడానికి మాత్రమే అని అన్నారు, పేద ప్రజల కష్టాలను తెలుసుకొని వారి కష్టాన్ని తీర్చడానికి కానీ బీఆర్ఎస్ నాయకుల మాదిరిగా భూకబ్జాలు చేసి పేద ప్రజల కడుపు కొట్టడానికి రాజకీయాల్లోకి రాలేదు అని తెలిపారు.ఎమ్మెల్యే కుటుంబం భూమిలేని పేదలకు వారి సొంత పొలాలు దానం చేసిన చరిత్ర మన ఎమ్మెల్యే కుటుంబానిది. ఇంకొక విషయం జడ్చర్ల లోని నల్లకుంటలో 4 ఎకరాల భూమిని కబ్జాకు గురైందని ఎమ్మెల్యే కుటుం బం పైన అసత్య ఆరోపణలు సోషల్ మీడియా వేదికగా చేస్తున్నారు కానీ ఈ ఆరోపణలు చేసే వారికి అసలు విషయం తెలవాలి. గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ హయాంలో చేయన టువంటి అభివృద్ధి ఈ 15 నెలల వ్యవధిలోనే అంతకంటే పది రెట్లు అభివృద్ధి చేసి చూపించిన మన ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలకంఠం, చిర్ప సత్యనారాయణ, ఎరుకల రాము, బంక ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర శనివారం ఎస్సీవర్గీకరణ చట్టం అమలు చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులు దళిత సంఘ సభ్యులు పాలాభిషేకం చేశారు.ముప్పై ఏండ్ల నుండి ఉద్యమం చేయడం సుప్రీంకోర్టు తీర్పు అనుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమీ అక్తర్ కమిషన్ వేసి ప్రజల నుంచి వినతులు తీసుకొని ఎటువంటి న్యాయ చిక్కులు రాకుండా వర్గీకరణ అమలు చేశారు. వర్గీకరణ అమలు అయినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి,టీపీసీసీ కార్యదర్శి నరసింహారావు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగరి శ్రీనివాసరెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కప్లాపూర్ ఆశన్న,స్థానిక మాజీ ఎంపీటీసీ చిట్లపల్లి బాలయ్య ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,సొసైటీ డైరెక్టర్ బాలస్వామి,గుముడాల చెన్నప్ప, పులిందర్ రెడ్డి,కుందేటి కిష్టన్న, వివేకానంద్,కొండాపూర్ దస్తయ్య,లక్ష్మారెడ్డి, కయ్య ఆనంతయ్య, రాంరెడ్డి,మల్కయ్య, కొండాపూర్ చెన్నప్ప,హస్నాబాద్ వెంకటయ్య,జిన్నారం ఖజప్ప,మహేందర్,లోకేష్,కొప్పుల రాములు, బ్యాండ్ శ్రీనివాస్,వేపురి వెంకటయ్య,కేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలి



నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలం కేంద్రంలోని దళిత కాలనీలో ఉన్న పేద ప్రజలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన కాలనీలో పర్యటించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొంత ఇండ్లు లేక దళిత కాలానికి చెందిన పేదలు సమీపంలో ఉన్న మార్కెట్ భూమిలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ఎలాంటి సమాచారం అధికారులు జేసీబీల సహాయంతో గుడిసెలను తొలగించడంతో వారు రోడ్డున పడ్డారన్నారు. గుడిసెల్లో ఉన్న సామాన్లు, వస్తువులు ధ్వంసమై నిరుపేదలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి నిరాశ్రయులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఆదుకోవాలని కోరారు.

ఐటీ టవర్ నిర్మాణానికి స్థల సర్వే చేయాలి :కలెక్టర్



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లాలో ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి సర్వే చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని నాగవరం శివారులో ఐటీ టవర్ నిర్మాణం కోసం ఇదివరకు ప్రతిపాదించిన స్థలా న్ని కలెక్టర్ టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్‌తో కలిసి సందర్శించారు. సంబంధిత స్థలం ఐటీ టవర్ నిర్మాణానికి అన్ని విధాలుగా అనువైనదేనా కాదా అనే విషయంపై పరిశీలిం చారు. కలెక్టర్ మాట్లాడుతూ ఐటీ టవర్ నిర్మాణం కోసం ప్రతిపాదిత స్థలానికి సంబంధించి మరోసారి సర్వే చేసి నివేదిక సమర్పించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రమేష్ రెడ్డి, సర్వే అధికారులు ఉన్నారు.

భూ కబ్జాదారుల భరతం పట్టాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ- వనపర్తి



పెబ్బేరు సంత స్థలం, వనపర్తిలో దేవాలయ భూములు, అల్లంపూర్ మానవపాడులో కృష్ణానదిని కబ్జా చేసిన వారి భరతం పట్టేందుకు హైడ్రాను వనపర్తి వైపు పంపించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శనివారం శాసనసభ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. మార్చి నెల కావడంతో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఉండే ఇన్కమ్ టాక్స్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఎల్ఆర్ఎస్ చెల్లింపులను ఏప్రిల్ నెల వరకు పొడిగించాలని కోరా రు. హైదరాబాద్ మహానగరంలో ఇచ్చిన ఓటీఎస్ పద్ధతిని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నీటి పారుదలకు సంబంధించి డి-8, డి-5 బుద్ధారం రైట్ కెనాల్, లెఫ్ట్ కెనా లలో చివరి ఆయకట్టు వరకు నీరు చేరడం లేదని దీనిని దృష్టిలో ఉంచుకొని కాలు వలలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని ఆయన కోరారు. పెబ్బేరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా మారుస్తూ మరికొన్ని కొత్త మండలాల ను ఏర్పాటు చేయాలని కోరారు. వనపర్తి నియోజకవర్గంలో బైపాస్ రోడ్డుకు, ఖాన్ చెరువు కెనాల్ నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ సమస్య ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. జేఎన్టీయూ కళాశాలతో పాటు నియోజకవర్గం లోని పలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలు, కళాశాలలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని కోరారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రాము

నవతెలంగాణ-పాన్‌గల్

తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మికల అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము శనివారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భవన నిర్మాణ, హమాలీ, బీడీ కార్మికులు, ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నాకు వెళ్లకుండా ఎక్కడికక్కడే అరెస్టు చేయడం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను సమస్యలను పరిష్కరించకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని పేర్కొన్నారు.

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బీఆర్ఎస్వీ నాయకుల ముందస్తు అరెస్టు అప్రాజస్వామికమని బీఆర్ఎస్వీ వనపర్తి జిల్లా నాయకుడు కే శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను రూపుమాపలేరని, విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయించాలని బీఆర్ఎస్వీ విభాగం పిలుపుమేరకు కొత్తకోట నుండి బయలు దేరిన బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం దారుణమన్నారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో పదిహేను శాతం నిధులు కేటాయించాలని, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ , బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వికాస్, మహేష్, రాజ్ కుమార్, రవికుమార్, చంద్రశేఖర్, శివ తదితరులు ఉన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా పది పరీక్ష

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఎల్‌ఈఓ నరసింహ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. మొత్తం 141 విద్యార్థులకు గాను140 విద్యార్థులు హాజరు కాగా ఒకరు హాజరు కాలేదని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బాధితుడికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి పట్టణంలోని 21వ వార్డుకు చెందిన కల్మూరి నరసింహకు ఇటీవల కాలు విరిగింది. విషయం తెలుసుకున్న టీపీసీసీ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు గంధం చిట్టెమ్మ, ఎస్సీ విజిలెన్స్ జిల్లా సభ్యుడు గంధం నాగరాజు, వార్డు నాయకులు గంధం రవి, ఈరపోగు అంజి, గంధం అన్నపూర్ణ తదితరులు శనివారం బాధితుడిని పరామర్శించి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు.

మేఘన్న అభయస్తం భరోసా అందజేత

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి పట్టణంలో బుడగ జంగాల కాలనీకి చెందిన సిరువాటి బంగారమ్మ మృతి చెందగా మాజీ కౌన్సిలర్ విభూతి నారాయణ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ శనివారం బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ వార్డు మెంబర్‌సిరివాటి మాసయ్య, విభూతి రాములు, మసికొండ మురళి, విజయుడు, వెంకటేష్ , మోహన్, శివాజీ, మాసన్న, తూర్పాటి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ నాయకుల అరెస్ట్ అప్రజా స్వామికం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ముదిరాజ్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమని సంఘం నాయకుడు దయానంద్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలను బీసీ బీ నుండి బీసీఏలోకి మారుస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నోరు మెదపక పోవడంతో ముదిరాజ్ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడికి పిలుపు నిచ్చారన్నారు. 2023లో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలను ఏ గ్రూపులోకి మారుస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్ర జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని ఆయన అన్నారు. బీసీ, ముదిరాజ్ సామాజిక వర్గం ఓట్లతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ముదిరాజ్ బిడ్డలను ముందస్తు అరెస్టు చేయించడం చాలా బాధాకరమన్నారు. అరెస్ట్ చేసినవారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణం ఓ కాలనీకి చెందిన మైనర్ బాలికపై అదే కాలనీకి చెందిన దండు రవి అసభ్యంగా ప్రవర్తించాడని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు. నిందితుడు రవిని శనివారం అరెస్టు చేసి ఆత్మకూరు ఇన్చార్జి వనపర్తి కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రాధాన్యత రంగాలను విస్మరించారు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జబ్బార్



మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎండీ.జబ్బార్

నవతెలంగాణ-వీపనగండ్ల

రాష్ట్ర బడ్జెట్లో ప్రాధాన్యత రంగాలను విస్మరించారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ.జబ్బార్ అన్నారు. మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో శనివారం సీపీఎం మండల కమిటీ సభ్యుడు ఎం.కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో అంకెలు కేటాయించారే తప్పా ప్రజల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. బడ్జెట్లో ఆదాయ, వ్యయాల మధ్య తేడా ఉందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, సాగునీరు, గ్రామీణ, పట్టణాభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ తక్కువగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన వాగ్దానాలకు అమలకు పొంతన లేదన్నారు. బడ్జెట్లో మిగిలిన రైతు రుణమాఫీ , రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, కొత్త ఆసర పింఛన్లు, వ్యవసాయ కార్మికులకు ఆత్మీయ భరోసా ఎప్పటి నుండి అమలు చేస్తారో స్పష్టంగా పేర్కొనలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ బడ్జెట్లలో కోతలు, ప్రజలపై భారాలు మోపుతూ పెట్టుబడిదారులకు కార్పొరేషన్ రుణ విముక్తులను చేస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరల చట్టం చేయడం లేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టడానికి చర్యలు తీసుకుంటుందో చెప్పలేదన్నారు. ఉపాధి కూలీలకు పనిదినాల పెంపు, కనీస కూలి పెంపు ప్రస్తావించలేదన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటుందో ప్రస్తావించలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి క్రమంగా విక్రయించేందుకు వేగం పెంచుతోందన్నారు. ప్రజల సమస్యల నుండి పక్కదారి పట్టించేందుకు డీలిమిటేషన్, హిందీ భాషను ప్రజలపై రుద్దుతుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికైన బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రులు రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్న బిల్లులు మంజూరు చేయడంలో రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయించడంలో కృషి చేయడం లేదన్నారు. వరి పంటలు ఎండిపోతున్నాయని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించాలని, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ద్వారా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్‌లో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేపట్టాలని పార్టీ కార్యకర్తలు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎం.కృష్ణయ్య, మహబూబ్ పాషా, రవిప్రసాద్, మండల నాయకులు బాలగౌడ్, వి.కృష్ణయ్య, ఆశన్న, ఈశ్వర్, నిరంజన్, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ముందస్తు అరెస్టు సరికాదు

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు



నవతెలంగాణ-వనపర్తి

అసంఘటిత రంగ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలకుండా ముందస్తు అరెస్టులు అక్రమంగా పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం సరైన చర్య కాదని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మార్చి 21న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేశారు. ఈ ముందస్తు అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని నిరసిస్తూ శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండ్ల రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అసంఘటిత రంగ కార్మికులైన హమాలీ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, భవన నిర్మాణం, బీడీ కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని తీసుకొస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టుకొని అధికారంలోకి వచ్చారన్నారు. 15 నెలలు అయినా సామాజిక భద్రత విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సామాజిక భద్రత చట్టాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

శాంతియుతంగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళుతున్న కార్మికులను, సీఐటీయూ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని ప్రజాస్వామ్య హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. గత ప్రభుత్వ విధానాలనే ఈ ప్రభుత్వం కూడా అమలు చేస్తూ కార్మికులపైన నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టాన్ని తీసుకువచ్చి వాళ్ల సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో ఉన్న కోటి 20 లక్షల మంది కార్మికులతో పెద్ద ఎత్తున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కే.సునీత, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మధు, నాగశేషి, మల్లయ్య, రాములు, కురుమూర్తి కార్మికులు పాల్గొన్నారు.

దళితవాడలోని భూమిని సర్వే చేయాలి: కేవీపీఎస్



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత దళితవాడలోని భూమిని సర్వే చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో అమరచింత డిప్యూటీ తాహసిల్దార్ రెడ్యానాయక్‌కు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్. ఎస్.అజయ్ మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలోని 5వ వార్డులో సర్వేనెంబర్ 506లో 1982లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి 9.12గుంటలు భూమి ఇచ్చారని ఇదే కాలనీలో ఓ ప్రైవేటు వ్యక్తి పట్టా భూమి అని చెప్పి.1.3గుంటలు కొనుగోలు చేసి వెంచర్ ఏర్పాటు చేశారన్నారు.ఆస్థలం పట్టా భూమా లేక ప్రభుత్వ భూమా అనేది తెల్చాలని కోరారు. దళితుల ఇందిరమ్మ ఇండ్ల స్థలంలో పట్టా భూమి ఎక్కడిదనే అభ్యంతరాలతో అనుమానలు వ్యక్తం చేస్తున్న వేళ ఈ భూ మిపై పూర్తిస్థాయిలో మండల రెవెన్యూ సర్వేయర్‌తో సర్వే చేస్తే నిజానిజాలు బయటపడతాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు సర్వే చేయకపోవడం వల్ల దళితుల మధ్య చిచ్చుపెట్టే విధంగా వ్యవహరిస్తున్న తీరు తగదన్నారు. ఇప్పటికైనా ఆసర్వే నెంబర్ మొత్తం విస్తీర్ణం ప్రభుత్వ సర్వేయర్‌తో చేయించి వాస్తవాలు ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. కేవీపీఎస్ కార్యదర్శి అరుణ్ కుమార్, మండల ఉపా ధ్యక్షులు ఎస్.విజయ్, ఎస్.రవి, ఏ.నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన తీర్మానం చరిత్రాత్మకం

- వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్ననాయుడు

నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రంలో బీసీ కులాల గణన చేపట్టాలని అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించడం చరిత్రాత్మక ఘట్టం అని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా బీసీ వర్గాలకు సరైన న్యాయం జరగడం లేదని, ఇందుకు బీసీ కులగణన, బీసీలు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడ్డారన్నారు. గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం దిశగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అలాగే బిసి కులగణన ఆధారంగా వాల్మీకి బోయలను ఎస్టిజాబితాలో పునరుద్ధరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వాల్మీకిల జనాభా ఐదు లక్షల 50 వేలుగా నమోదయిందన్నారు. 1968 వరకు బోయలు ఎస్టీలుగానే ఉన్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మినహా భారత దేశంలోని 94 శాతం రాష్ట్రాలలో వాల్మీకి బోయలను ఎస్సీ లేదా ఎస్టీ జాబితాలో ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో బీసీ జాబితాలో ఉన్నారన్నారు. అన్ని రంగాలలో వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని కోరారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం తూతూ మంత్రంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఒకసారి మైనార్టీ బిల్లు వాల్మీకుల బిల్లు కలిపి కేంద్రానికి పంపిందన్నారు. మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న మాలి వర్గాన్ని ఎస్టి జాబితాలో కలపాలని కేంద్రానికి పంపిందన్నారు. బీఆర్ఎస్ బిజెపి మధ్యలో వాల్మీకులు బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వాల్మీకులపై తన అభిమానం చాటుతూ వనపర్తి పట్టణంలో వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహ ఆవిష్కరణ చేసి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు. వాల్మీకి బోయలపై దయవుంచి సీఎం రేవంత్ రెడ్డి కేంద్రంపై ఒత్తిడి పెంచి ఎస్టీ జాబితాలోకి మార్చాలని దేవన్న నాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

నిలువు రాళ్లను సందర్శించిన విద్యార్థులు



నవతెలంగాణ -వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ విద్యార్థులు ప్రిన్సిపల్ అబ్దుల్ ముబీన్, ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట జిల్లాలోని చారిత్రాత్మకమైన నిలువురాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ మన పూర్వీకులకు కొన్నివేల సంవత్సరాల క్రితమే విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కలిగి ఉన్నారన్నారు. అందులో భాగంగానే ఇక్కడ నిలువు రాళ్లను ప్రతిష్టించారని అన్నారు. ఈ నిలువురాళ్ల ఆధారంగా కాలాన్ని, సమయాన్ని, మరియు ఋతు వులను గుర్తించే వారని, అలాగే ఆకాశంలో నక్షత్రా లను పోలిన సప్తర్షి మండలాన్ని ఇక్కడి రాళ్లపై చెక్కారని తెలిపారు. త్వరలోనే ఈ నిలువు రాళ్లకు ప్రపంచ వారసత్వ గుర్తింపు దక్కుతుందని అన్నారు. విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టేమని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలపై అవగాహన ఉండాలి

- డిప్యూటీ లీగల్‌ఎయిడ్ కౌన్సెల్ ఉత్తరయ్య



సదస్సులో మాట్లాడుతున్న ఉత్తరయ్య

నవతెలంగాణ-వనపర్తి

వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సెల్ ఉత్తరయ్య రైతులకు సూచించారు. శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా న్యాయసేవాధికార జిల్లా కార్యదర్శి వి.రజని సూచనల మేరకు రైతులకు రైతు చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఉత్తరయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించడమే లక్ష్యంగా విత్తన చట్టం 1966 రూపొందించబడిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను రైతులకు ఎమ్మార్పి కంటే ఎక్కువ అమ్మినా, నకిలీ ఉత్పత్తులను అందించిన కన్స్యూమర్ కోర్టులో ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీదేవి మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవల కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు. ఎం. రఘు మాట్లాడుతూ ఉచిత న్యాయ సలహాలు పొందడం కోసం 15100 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య రైతులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో లక్ష్మీనరసింహ కాలనీ

- ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి



నవతెలంగాణ-వనపర్తి

జిల్లా కేంద్రంలోని లక్ష్మీనరసింహ కాలనీలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మి అన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలపై శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సర్వేలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఈ కాలనీ కౌన్సిలర్‌గా ఎన్నికైన భాషా నాయక్ ఐదేళ్ల కాలంలో ఒక్క పని కూడా చేయలేదని కాలనీవాసులు తెలిపారన్నారు. తొమ్మిదో వార్డు భగీరథ ఫంక్షన్ హాల్ ఏరియాలో సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందన్నారు. వానకాలం వస్తే రోడ్లమీద నీళ్లు మల్లుకొని బయటికి కూడా రాలేని పరిస్థితి ఉంటుందని స్థానికులు తెలిపారన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలని డిమాండ్ చేశారు. లక్ష్మీనరసింహ కాలనీ గుడి ఎదుట ఒక విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని లైన్‌మెన్‌కు ఎన్నోసార్లు తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. ఇదే ప్రాంతంలో మరో స్తంభం ఒరిగిందని, ఈదురు గాలులకు విరిగిపడే అవకాశం ఉందన్నారు. ఒరిగిన స్తంభం స్థానంలో వెంటనే కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలన్నారు. స్తంభాలను ఏర్పాటు చేయకపోతే ఐద్వా ఆధ్వర్యంలో కాలనీ ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు రేణుక, కాలనీ మహిళలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- కాంగ్రెస్ యువ నాయకుడు జూపల్లి అరుణ్



గ్రామస్తులతో మాట్లాడుతున్న జూపల్లి అరుణ్

నవతెలంగాణ-వీపనగండ్ల

చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమార్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త కొత్త కృష్ణారావు కుమారుడు కొత్త సురేష్ మృతి చెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కృష్ణారావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జూపల్లి అరుణ్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు. అదే గ్రామానికి చెందిన సుధాకర్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు జూపల్లి అరుణ్ దృష్టికి తీసుకురాగా మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి గ్రామ స్తుల సమస్యలను తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులకు దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఆయన వెంట కొప్పునూరు సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ జెడ్పిటిసి కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాసం ఉంటున్న ముస్లింలందరికీ అల్లా ఆశీస్సులు కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి, యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, దుప్పల్లి మాజీ సర్పంచ్ చుక్క శివశంకర్ నాయుడు, మదనాపురం అధ్యక్షులు బాలకృష్ణ, మండల నాయకులు కొత్తపల్లి మాసన్న, సత్యం యాదవ్, శ్రీనివాసులు,మనోజ్ కుమార్,రవికుమార్,బాలస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మదనాపురం

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో తండాలకు రోడ్డు మార్గం ఉండేది కాదని కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ అన్నారు. మదనాపురం మండలంలోని నెలివిడి స్టేజి నుండి గ్రామ తండావరకు వేస్తున్న బీటీ రోడ్డు పనులకు శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా ప్రజా సంక్షేమం కోసం ఆరాటపడుతుందన్నారు. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి చొరవతో బీటీ రోడ్డు వేస్తున్నందుకు ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తూము విజయ్, గ్రామ అధ్యక్షుడు కొండన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయాలి

• సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎం.శంకర్ నాయక్



నవతెలంగాణ - బల్మూరు

అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గోదల్ గ్రామంలో సర్వేనెంబర్ 152, 8/1లో రెండు ఎకరాలు 32 గుంటల భూమి ఉన్నదని అట్టి భూమిని గ్రామంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు భూమిని లేఔట్ చేసి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం గోదల్ గ్రామాన్ని సందర్శించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. గతంలో పేదలకు ఇళ్ల స్థలాల కోసం పట్టాలు పంపిణీ చేసి ప్లాట్లు చూపించకపోవడంతో ఇల్లు నిర్మాణం చేసుకోలేక ఆ స్థలం అట్లాగే ఉండిపోయిందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన నేపథ్యంలో అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థలం లేకుండా ఇల్లు లేకుండా ఇబ్బంది పడుతున్న గోపాల్ గ్రామస్తులకు గ్రామంలో 152 సర్వే నెంబరు 8/1 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే కొందరికి పట్టాలు పంపిణీ చేసి ఆగిపోయిందని, అట్లాంటి నిరుపేదలందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్థలాన్ని లేఔట్ చేసి పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థలాన్ని ఆక్రమించుకొని పేదలకు గుడిసెలు వేపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వాడాల మధు, గోదల్, గ్రామస్తులు రాధాకృష్ణ, చంద్రయ్య తదితరులున్నారు.

అగ్ని ప్రమాద సంఘటన స్థలం పరిశీలన



మహబూబ్‌నగర్ డెస్క్ : కొల్లాపూర్ మండల పరిధిలోని చింతలపల్లి గ్రామానికి చెందిన నల్లపోతుల అంజి నివాసముంటున్న గుడిసె శనివారం ఉదయం 10.30గంటలకు ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి పూర్తిగా దగ్ధమైంది. గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జూపల్లి అరుణ్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన పరిస్థితిని బాధితులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు రూ.5 లక్షల మేర ఆస్తినష్టం జరిగినదని, ఇంటి నిర్మాణం కోసం కొనుగోలు చేసిన సామాగ్రి, నిల్వ ఉంచుకున్న నగదు దగ్ధమైందని బాధితులు వివరించారు. ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తానని తక్షణ సహాయంగా వారికి ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఆయన వెంట మండల నాయకులు బిచ్చారావు, గ్రామ నాయకులు తదితరులున్నారు.

కొనసాగుతున్న పది పరీక్షలు

నవతెలంగాణ-చారకొండ

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు రెండవ రోజు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ ఝాన్సీ రాణి తెలిపారు. పరీక్షలకు 100శాతం విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద ఇన్విజిలేటర్స్ విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించారు. విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. ఎస్సై శంషుద్దీన్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది నిఘా పర్యవేక్షణలో ఉన్నారు.

ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండల కేంద్రానికి చెందిన యువకుడు చెట్టుకురేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుల, ఎస్సై వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన హరిజన బొమ్మగాళ్ల మహేష్(28) అనే యువకుడు శుక్రవారం ఇంటి నుంచి బయటికి వెళ్లి గ్రామ సమీపంలో గల పోచమ్మ గుడి దగ్గరలో గల కొత్త బావి దగ్గర చింతచెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. శనివారం ఉదయం స్థానికులకు యువకుడు చెట్టుకు ఉరేసుకుని వేలాడుతున్నది చూసి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై గోకారి తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం కోసం కొల్లాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని ఆయన తెలిపారు. మృతునికి భార్య పుష్ప, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విధుల్లో తహసీల్దార్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

నాగర్‌కర్నూలు జిల్లా బాదావత్ సంతోష్ ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని ఎస్ఎల్‌బీసీ దోమలపెంట టన్నెల్ సొరంగంలో శుక్రవారం రాత్రి విధులు నిర్వహించినట్లు మండలం తహసీల్దార్ జే.కే.మోహన్ తెలిపారు. ఆయనతో పాటు మండల ఆఫీస్ సిబ్బంది ఎంఆర్ఐ శివకుమార్, అసిస్టెంట్ మల్లేష్, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-కల్వకుర్తి

మున్సిపాలిటీ పరిధిలోని కేశవ నగర్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌తో కలిసి కాలానికి చెందిన పలువురు నాయకులు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రం గా ఉందని, వీధిలైట్లు సక్రమంగా లేవని, తాగునీటి సమస్య నెలకొందని తదితర సమస్యలతో కూడిన అవినీతి జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీవాసులు మాజీ సర్పంచ్ జిల్లెల రాములు, మల్లికార్జున్, మైబు, కాంగ్రెస్ యువజన నాయకులు సురేష్ ఉన్నారు.


ఈ యువకుని ఆదర్శం..! అద్భుతం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

బిజినపల్లి మండలం గుడ్లనర్వ గ్రామానికి చెందిన జగన్ అనే యువకుడు పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ జాబు చేస్తున్నాడు. అయినా అతనికి ఏదో విధంగా సమాజానికి సేవ చేయాలని ఉద్దేశం కలిగి సేవ చేయాలని నిర్ణయించుకున్నాడు. తన కళ్ళ ముందే పాముకాటుతో ఎంతోమంది ఎక్కడో ఒక దగ్గర మరణించడం జరుగుతుందాని గమనించి, అదే విధంగా ఏమీ తెలియని జీవి పాము తనను తాను రక్షించుకోవడం కోసం పాము పాటేస్తుందని తెలుసుకొని అటు పామును, ఇటు మానవుని రక్షించాలనే ఉద్దేశంతో స్నేక్ క్యాచింగ్ విద్యలోని మెలకువలను నేర్చుకున్నానని తాను పామును పట్టుకొని అడవులలో విడిచిపెడతా నని యువకుడు జగన్ తెలిపారు. ఎవరికైనా పాము కనబడిన దానివల్ల ముప్పు కలుగుతుందని అనుకున్నవారు 8688718650 నెంబర్‌కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తానని జగన్ తెలిపాడు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-వంగూరు

మండల పరిధిలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన బుడ్డ బక్కయ్య(60) మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. గత రెండు వారాల క్రిందట ఆటో టీవీఎస్ ఢీ కొట్టడంతో తలకు బలమైన గాయం కావడంతో కల్వకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడం తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామ యువకులు శనివారం అందరూ కలిసి రూ.28వేలు, డీలర్ గోపాలు 10వేలు, బీజేపీ యువ నాయకులు రూ.5వేల, సలేశ్వర్ రూ.5వేలు చొప్పున మొత్తం రూ.48 వేల రూపాయలను మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్ తిరుపతి రమేష్ వెంకటస్వామి మల్లేష్ సైదులు నిరంజన్ అంజయ్య. చంద్రమౌళి, డ్రైవర్ల యూనియన్ తదితరులు ఉన్నారు.

ఆరో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు శనివారం ఆరో రోజుకు చేరుకున్నాయి. దీక్షలను ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఉన్న 13 ఎకరాల 39 గుంటల భూమిని ఇళ్ల స్థలాల కోసం గత 20ఏళ్ల క్రితం కొనుగోలు చేసింది. మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలు కిరాయి ఇండ్లలో ఉండి, కిరాయి చెల్లిస్తూ చాలా దుర్భరంగా జీవిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేదలు కిరాయిండ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇళ్ల స్థలాలకు పట్టాలు వచ్చేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. దీనిపై ప్రభుత్వం ప్రభుత్వాధికారులు స్పందించి పేదల న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.హన్మంతు, తిమ్మస్వామి, బాలస్వామి, శ్రీనివాసులు, అనంతమ్మ, ఖాదర్ బి, లక్ష్మి, వెంకటమ్మ, ఎల్ల గౌడ్, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుపై..

శ్వేత పత్రాన్ని విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న
- అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షలు కేటాయించాలి
- దళిత వ్యతిరేక బడ్జెట్‌పై కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శనివారం తాడూరు మండలం యంగంపల్లి గేటు దగ్గర కేవీపీఎస్ ఆధ్వర్యంలో బడ్జెట్‌పై నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3,04,965 కోట్లతో పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రూ.40,232 కోట్లతో ఎస్సీ అభివృద్ధి ఫండ్ క్రింద కేటాయించారని, అవి కేవలం కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని, అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ.750కోట్లు కేటాయించి ప్రతి దళిత కుటుంబానికి రూ.12లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోలేకపోయిందని, బడ్జెట్‌ను వెంటనే కోసం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో దళితులపైన చూపిన వివక్షకు అసెంబ్లీలో దళితులకు ప్రతిఏటా బడ్జెట్‌లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌లో నూటికి 30శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. ఖర్చు చేయని నిధులను సబ్‌ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్‌లో ఖర్చు చేయాలని సబ్‌ప్లాన్ చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. దళితుల యొక్క ఆవాసాలు, విద్యా, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు. రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బీ సీ గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామని రూ.12లక్షలు అంబేద్కర్ అభయహస్తం అమలు చేస్తామన్న మాటకు ఈ బడ్జెట్‌లో నయా పైస కూడా కేటాయించలేదన్నారు. మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో దళితుల అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయిలు పెండింగ్‌లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్‌లో అద్దె భవనాల అద్దెల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు పరిహారాన్ని సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయని, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్‌లో ఉండటం విచారకరమన్నారు. గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు. పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల ఖర్చుపై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు. సబ్‌ప్లాన్ నిధులలో జవాబుదారీ తనాన్ని పెంపొందించాలని, ఎస్సీ, ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు చర్చల సందర్భంగా దళితుల, గిరిజనుల సబ్‌ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. బడ్జెట్‌పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని, అంబేద్కర్ అభయహస్తానికి ఏటా రూ.750 కోట్లు కేటాయిస్తామన్న మాటను నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో శ్రీకాంత్, పరశురాం, చిన్నయ్య, రామచంద్ర, రాములు, కాశన్న తదితరులు పాల్గొన్నారు.

ఏ రోజుకారోజు ప్రశ్నాపత్రాలను పరిశీలించి పంపాలి

• జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఏ రోజుకారోజు ప్రశ్నాపత్రాలను పరిశీలించి పంపాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వాహణలో భాగంగా శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి ఉదయం 8గంటలకు సీఎస్, డీవోలతో వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ పరీక్షల విధి నిర్వాహణలో పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నపత్రాల తరలింపు ప్రక్రియ అత్యంత కీలకమని, ఏ రోజు పరీక్ష ఆరోజు నిర్వహించే ప్రశ్నపత్రాలనే తరలించాలని, ప్రశ్నపత్రాల తరలింపు చేసే సందర్భంలో డబ్బాలపై కోడ్ నెంబర్‌లను ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని మాత్రమే తరలింపు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలకు గురి చేయకుండా సబ్జెక్టుల వారిగా పరీక్షల నిర్వహణ చేపట్టాలని ఆయన సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి సేల్ ఫోన్ తీసుకుని రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పదో తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా సజావుగా కొనసాగుతున్నాయని, రెండోవ రోజు సెకండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్ష 60 కేంద్రాల్లో సాఫీగా జరిగిందని ఆయన తెలిపారు. హిందీ పరీక్షకు 10,551 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 10,527 మంది విద్యార్థులు హాజరయ్యారని, 24 మంది విద్యార్థులు నేటి హిందీ పరీక్షకు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 99.77 హాజరు శాతం నమోదైనట్లు డీఈఓ తెలిపారు. కార్యక్రమంలో పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్ రావు, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, చంద్రుడు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ సెక్షన్ క్లర్క్ సాయి, శివకుమార్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీ చేశాకే లోపలికి పంపాలి : డీఈఓ

తెలకపల్లి : ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని డీఈఓ ఏ.రమేష్ కుమార్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కేకే.రెడ్డి పాఠశాలలో కొనసాగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు పరీక్షా కేంద్రాల్లోని వసతులను ఆయన పరిశీలించారు. సీసీ కెమెరాలు సమక్షంలో ప్రశ్నపత్రాల ఓపెన్ చేసే ప్రక్రియను డీఈఓ పరిశీలించారు. ఏ రోజు ఏ పరీక్ష నిర్వహిస్తారో ఆ పరీక్ష పేపర్లను మాత్రమే ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని పోలీస్ స్టేషన్ నుంచి తీసుకురావాలని సూచించారు. పరీక్షా కేంద్రం లోపలికి వెళ్ళి విద్యార్థులను తనిఖీ చేస్తున్న ప్రక్రియను పరిశీలించి పలు సూచనలను అందజేశారు.పదో తరగతి పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే ఇన్విజిలేటర్లు విధిగా ఉదయం 8గంటలకే చేరుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి 8:40కి వచ్చిన ఇన్విజిలేటర్లను హెచ్చరించారు. పదో తరగతి పరీక్షల విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే పరీక్షల నిబంధన ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యార్థులు పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో రాసేలా పరీక్ష నిర్వాహకులను ఆదేశించారు.

విద్యార్థుల మనసెరిగి బోధన చేయాలి..

విద్యార్థుల మనసెరిగి బోధన చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధి రాకొండ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు పాఠ్యాంశాలను బోధించి అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీకి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసి ఎంఈఓ ఆమోదంతో డీఈఓ కార్యాలయానికి పంపించాలని డీఈఓ సూచించారు. అనంతరం రాకొండ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల గణితం, ఆంగ్ల, తెలుగు సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యాను అందించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆయన వెంట తెలకపల్లి ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

జల దోపిడీని అడ్డుకోవాలి

• రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపు



నవతెలంగాణ-కల్వకుర్తి

జల దోపిడీని అడ్డుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు పిలుపునిచ్చారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో పాలమూరు అధ్యయన వేదిక, కల్వకుర్తి జేఏసీ ఆధ్వర్యంలో జల దోపిడీపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని అడ్వకేట్ వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, ఇరిగేషన్ నిపుణులు కేవి హాజరైనారు. 1956 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు నీళ్ళ విషయంలో పాలమూరు జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయానికి గురి చేసింది. అంతే గాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన స్వరాష్ట్రంలో కూడా పాలమూరు జిల్లాకు అదే దుస్థితి. కండ్లమందే మనకు దక్కాల్సిన నీటిని పట్టపగలే నల్లగొండ జిల్లాకు తరలించుక పోతుంటే అడ్డగించాల్సిన 14మంది ప్రజాప్రతినిధులు నోరు మెదపడంలేదని ఎం.రాఘవాచారి ప్రశ్నించారు. "కరువు కాలానాగై కాటేసింది.. ఆకలి ఆ పైన జత కల్సింది.. వలస నొసటి రాతై నిల్సింది.. బతుకు బండరాయై పోయింది.. ఇది మన పాలమూరు జిల్లా కథ.. పాలమూరు రైతుల కన్నీటి వ్యథ.." గత దశాబ్దాలుగా కరువు, పేదరికం, నిరుద్యోగం, వలసలు, అవిద్య, అనారోగ్యం, కుటుంబ జీవన విధ్వంసం ఈ పాలమూరు జిల్లాలో రోజు రోజుకు పెరిగిపోతుంది. దేశమంతటా ఎన్నో ప్రాజెక్టులు కట్టి, కాలువలు తొవ్వి, బీడు భూముల్ని పంటపొలాలుగా మార్చి తమ చెమట నెత్తురుని దారబోసిన పాలమూరు రైతాంగ బిడ్డలు నేడు సాగునీరు లేక దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. వలసల జిల్లా, లేబర్ జిల్లాగా ఉన్న పాలమూరు రిజర్వాయర్ల జిల్లాగా మారేదెన్నడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలమూరు జిల్లా అనేక ఇబ్బందుల పాలయ్యాం. స్వరాష్ట్రంలో కూడా పాలమూరు జిల్లా కన్నీటి కడగండ్లతో, చితికిన బతుకులతో జీవిస్తున్నారు.మన కళ్ళముందే పాలమూరు జిల్లా రైతాంగానికి దక్కాల్సి కృష్ణానది నీళ్ళను 'ఏదుల రిజర్వాయర్' ద్వారా నల్లగొండ జిల్లాకు తరలించేందుకు కుట్ర జరుగుతుంది. పాలమూరు జిల్లాకు చెందిన రైతాంగం ముఖ్యమంత్రితో సహా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్న నీళ్ళ తరలింపు ఆపేందుకు నోరుమెదపలేని దుస్థితి. మన పాలమూరు రైతు బిడ్డే పాలకుడుగా ఉన్నారు. ప్రశ్నించేవాడు కూడా పాలమూరు జిల్లా నుంచి ఉన్నాడు. నీటిని నల్లగొండ జిల్లాకు తరలించుకపోతున్న ఈ విధానాన్ని వివిధ పార్టీల వారు ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో జేఏసి చైర్మన్ సదానందం గౌడ్, సీఐటీయూ ఆంజనేయులు, కేవీపీఎస్ పరశురాములు, బీజేపీ బాబీదేవ్, సీపీఐ పరశురాములు, బీఎస్పీ అంజి, బీసీ సబ్‌ప్లాన్ రాజేందర్, గోపాల్, సైదులు యాదవ్, తెలంగాణ ఉద్యమకారులు బాలయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

• హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోని ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ సూచించారు.

ఉపాధి హామీ కూలీలు ఉదయమే పనికి వెళ్లి మధ్యాహ్నం 12గంటల లోపల ఇంటికి లేదా చెట్ల నీడకు చేరుకోవాలని సూచించారు. ఈ వేసవిలో తెల్లని వదులైన దుస్తులు ధరించాలి. తలపైన టోపీ లేదా టవల్ చుట్టుకోవాలి. ప్రతి గంటలకు ఒకసారి 300ఎంఎల్ నీరు తాగాలని సూచించారు. ఎవరికైనా వడదెబ్బ తగిలినట్టు అనిపిస్తే ఉండే లక్షణాలు గురించి వివరించారు. ముఖ్యంగా తలనొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, జ్వరం, కడుపులో నొప్పి, శ్వాస ఎక్కువగా తీసుకోవడం, బీపీ తగ్గిపోవడం లక్షణాలు కనిపిస్తే వెంట నే 108 వాహనానికి సమాచారం అందించి ఆస్పత్రి కి వెళ్ళినచో ప్రాణాలు కాపాడటానికి వీలు ఉన్నట్లు సూచించారు. అదేవిధంగా వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే చల్లని గుడ్డతో నుదుటిపై తూడ్చాలి. లీటర్ నీటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు మొత్తం కలిపి తాగించాలి. ఈ ఎండాకాలంలో ముఖ్యంగా వాటర్ మిలన్, దానిమ్మ, జామ, అరటి పండ్లను ఎక్కువగా తీసుకోవాలి. కొబ్బరి బోండాలు మజ్జిగ ఎక్కువగా (అంబలి) తాగాలని సూచించారు. ఉపాధి హామీ కూలీలకు ఎప్పుడైనా అవసరం ఉంటే స్థానిక వైద్య సిబ్బంది వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు వాంతులు విరేచ నాలకు, జ్వరానికి సంబంధించిన ప్రాథమిక చికిత్స అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గజవర్ధనమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అబేదాబేగం ఉపాధి కూలీలు తదతరులు పాల్గొన్నారు.

25న ఛలో హైదరాబాద్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐకేపీ వీవోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా పీడీ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐకేపీ ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ ప్రకారం వివోఏలకు రూ.20వేల వేతనం ఇవ్వాలని, అదేవిధంగా బకాయి ఉన్న శ్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే గ్రామ సంఘాలకు చెల్లించాలని, గ్రామ సంఘాల నుంచి ఐకేపీ వీవోఏలకు రావాల్సిన 3వేల వేతనం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 25న ఛలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆమె మేరకు ఐకేపీ ఓఏలకు రూ.20 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు చెల్లించాలని, వేతనాలను వ్యక్తిగత ఖాతాలకు ఇవ్వాలన్నారు. అదేవిధంగా వీవోఏలకు సీసీలుగా ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఒకే రకమైన యూనిఫామ్ ఇవ్వాలని వివోఏలకు లైవ్ మీటింగ్లను రద్దు చేయాలని కోరుతూ ఛలో హైదరాబాద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వీవోఏలు అందరూ పాల్గొని ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సుమలత రాష్ట్ర కమిటీ సభ్యులు అంజయ్య, జిల్లా కోశాధికారి మల్లేష్ తదితరులున్నారు

మాజీ జవాన్ విగ్రహం ధ్వంసం



నవతెలంగాణ-చారకొండ

మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో బోడబండ తండాలో భారతీయ జవాన్ డాక్టర్ మహిపాల్ నాయక్ విగ్రహం ధ్వంసమయ్యిందని తెలుసుకున్న మండల అధ్యక్షులు ఆ స్థలాన్ని పరిశీలించి గ్రామ ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తర్వాత వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీల మహనీయుల విగ్రహాల ధ్వంసమవుతుంటే ప్రభుత్వం ఏం చేస్తుం దని మహనీయుల విగ్రహాలకు కనీస భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటి చర్యలు జరగకుండా ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలను ఇలాంటి హేయమైన చర్యలను ధర్మ సమాజ్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, బీలల ఆధ్వర్యంలో తీవ్రంగా ఖండిస్తుందని వారికి అండగా నిలబడుతుందన్నారు.కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మల్లేష్ మహారాజ్, నాయకులు మహేష్, విజయ్, నాయకులు మోతిలాల్ నాయక్, లక్ష్మణ్ ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-చారకొండ

మండల కేంద్రంలో చారకొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.గణేష్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహం పక్కన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజ ల దాహార్తాన్ని తీర్చడానికి చలి వేంద్ర కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. సమీపంలో ప్రయాణికులు, బాటసారులు, ప్రజల దాహాన్ని తీర్చడమే ధ్యేయమని తెలిపారు.కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు నరేష్, కవిత, శేఖర్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

పెంట్లవెల్లి : పదో తరగతి పరీక్ష కేంద్రాలను స్థానిక ఎస్సై రామన్ గౌడ్ ఎమ్మార్వో విజయసింహ తనిఖీలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షలలో తమ యొక్క ప్రతిభను చాటి మంచిర్యాంకులు తెచ్చుకోవాలని వారన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
ఆదివారం మార్చి 23, 2025 www.navatelangana.com

ఉచిత కంటి అద్దాల పంపిణీ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గం మక్తల్ మండలం మంతన్‌గౌడ్ గ్రామంలో వాకిటి శ్రీహరి, సేవా సమితి ఆధ్వర్యంలో ఇటీవల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దాదాపు 52మందికి సమస్యలు గుర్తించి, మహబూబ్‌నగర్‌లోని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేశారు. తిరిగి మంతన్‌గౌడ్ గ్రామానికి చేరుకున్న వారికి శనివారము రోజు ఉచిత కంటి అద్దాలు, మందులు, పండ్లు, బ్రెడ్లు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు గౌడ్, కృష్ణయ్య గౌడ్, కృష్ణ, కార్తీక్, శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ.రవికుమార్, నూరుద్దీన్, అసముద్దీన్, బోయ నరసింహ, రామ్ రెడ్డి లయన్స్ ఆసుపత్రి సిబ్బంది సత్యంగౌడ్, ఖాజాద్దీన్ మంతన్‌గౌడ్ గ్రామనాయకులు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.4 లక్షల విరాళం



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలోని లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలకు నూతన రథం తయారీకి స్థానిక గ్రామానికి చెందిన భక్తుడు జె.ఆంజనేయులు గౌడ్ స్వామి వారికి రథం తయారీ కోసం నాలుగు లక్షలు విరాళంను లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ హనుమంతు గౌడ్, రాజశేఖర్‌రెడ్డి, ఎరుకలి రాములు, నక్క నర్సింలు, ఉప్పరి రాజేష్, కొల్లూర్, తిరుపతిగౌడ్, రాఘవేంద్రగౌడ్, రంజిత్ కుమార్, కొల్లూర్ లింగప్ప, పోతుల రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పట్టణంలో ఆదివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ లైన్ల పై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నట్లు స్థానిక ఏఈ.మహేష్‌గౌడ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని యాదగిరి రోడ్డు ఫీడర్, చిల్డ్రన్స్ ఆస్పత్రి, సత్యసాయి ఫీడర్ లపై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు,వ్యాపార సముదాయ యజమానులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఏఈ మహేష్ గౌడ్ కోరారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - క్రిష్టా

కృష్ణ మండల కేంద్రంలోని శ్రీ జ్ఞానసంగమ ప్రైవేటు హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులను విద్యాభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నిజ జీవితంలో ఉద్యోగం కోసం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జలం ఒడిసి పట్టు.. కరువును తరిమి కొట్టు



నవతెలంగాణ - నారాయణపేట

ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా పేట మండల పరిధిలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు విద్యార్థులకు జల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ జలం ఒడిసి పట్టు.. కరువును తరిమి కొట్టు... అంటూ చేసిన ప్రదర్శన ఎంతో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా నీటిని ఎలా కాపాడుకోవాలి. ఎలా పొదుపు చేయాలి.నీటిని వృధా చేయకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు ఏంటీ అనే అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానో పాధ్యాయులు మధుసూదన్ రావు, పాధ్యాయ బృందం మంగళ, శ్రీదేవి, శిరీష, నిర్మల, శశిరేఖ, లక్ష్మణ్, ప్రతాప్, నరసింహా, వెంకటేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభయుడి సన్నిధిలో జడ్జిల ప్రత్యేక పూజలు..

నవతెలంగాణ- ఊరుకొండ

ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ, పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రముఖ జడ్జిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని ఉరుకొండ, పేట శ్రీపబ్బతి అంజనేయస్వామి దేవాలయంలో నాగర్‌కర్నూల్ ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు, కల్వకుర్తి సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, జూనియర్ న్యాయమూర్తి కావ్యలు స్వామివారిని దర్శించుకుకోవడానికి రావడంతో దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు దార బంగారయ్య, ఆలయ సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ జలదినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట



ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరి ంచుకొని నారాయణపేట జిల్లా మద్దూరు జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థిని, విద్యార్థుల చేత ఉపాధ్యా యులు నీటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నీటి ప్రాముఖ్యత, జల సంరక్షణ, నీటిని పొదుపుగా వినియోగించుట గురించి ఉపాధ్యా యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు బాలాజీ, వసంత్, వనజ, విజయలక్ష్మి, శారద, ప్రసన్న లక్ష్మి, నాగేందర్, యశ్వంత్, ఎల్. భీమయ్య, వెంకటప్ప, వెంకటయ్య, స్వప్న, ఆంజనేయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా కార్మిక ఉద్యమాలపై నిర్బంధం ఆపాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రామి రెడ్డి
- నల్ల బ్యాడ్జీలతో నిరసన
- అక్రమ అరెస్టులను ఉద్యమాలను ఆపలేవు
- సీఐటీయూ నాయకులు



నారాయణపేటలో..

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లావ్యాప్తంగా శుక్ర, శనివారం రెండు రోజులపాటు సీఐటీయు, సీపీఐ(ఎం), వ్యవసాయ కార్మిక సంఘం నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరైంది కాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్‌రామిరెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం)పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ పాలన నిరంకుశ నియంతృత్వ పాలన అంటూ ప్రగతి భవన్ గేట్లను బుల్డోజర్లతో తొలగించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రస్తుతం అదే నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ, హమాలి, బీడీ తదితర అసంఘటిత రంగకార్మికుల సమస్యలు పరిష్కరించాలని 33 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరించి కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న బోజన తదితర కార్మికులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను అమలు చేయాలని అన్నారు. జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి.వెంకట్రాంరెడ్డి, సీఐసీయూ జిల్లా కార్యదర్శి బాల రాం,దామరగిద్దలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, మాగనూరు మండలంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుంజనూర్ అంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లానేత నర్సింహ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జోషి, మక్తల్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవిందరాజ్, మక్తల్ సీపీఐ(ఎం) నాయకులు ఎల్లప్ప తదితరులను ఉదయం 6 గంటలకే పోలీసులు అరెస్టు చేశారన్నారు. కార్మిక వర్గ పోరాటం పై ప్రజా పోరాటాల పై ప్రభుత్వాలు నిర్బంధాన్ని ప్రయోగిస్తే ఉద్యమాలు ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతాయన్న చరిత్ర సత్యాన్ని తెలుసుకొని నడుచుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలరాం పాల్గొన్నారు.

నారాయణపేట: కార్మికులు తమ హక్కుల సాధన కోసం పోరాటంలో భాగంగా చలో హైదరాబాద్ బహిరంగ సభకు శుక్ర, శనివారం రోజు బయలు దేరుతున్నారని రెండు రోజులపాటు సీఐటీయూ నాయకులను జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ నాయకులను అక్రమంగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం దారుణమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం విమర్శించారు. నిర్బంధకాండను నిరసిస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యనారాయణ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు తెలిపారు. నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బలరాం మాట్లాడుతూ.. కేసీఆర్ పాలన నిరంకుశ, నియంతృత్వ పాలన అంటూ ప్రగతి భవన్ గేట్లను పగల గొట్టిన ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ ప్రస్తుతం అదే బీఆర్ఎస్ నియంతృత్వ విధానాలను అవలంబిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చలో హైదరాబాద్ కు సీఐటీయూ పిలుపునిచ్చిందని అన్నారు. భవన నిర్మాణ, హమాలి, రవాణరంగ, బీడీ తదితర అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, 73షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలను పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సవరించి కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ జరిగే బహిరంగ సభను భగ్నం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఐటీయూ నాయకత్వము పై నిర్బంధ కాండను ప్రయోగించిందని అయినప్పటికీ శుక్రవారం హైదరాబాద్ అసంఘటిత కార్మికుల గొప్ప బహిరంగసభ విజయవంతంగా జరిగిందని తెలిపారు. శనివారం ఎలాంటి కార్యక్రమాలు లేకున్నా జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దారుణమని విమర్శించారు. కార్మిక వర్గ పోరాటం పై, ప్రజా పోరాటాల పై ప్రభుత్వాలు నిర్బంధాన్ని ప్రయోగిస్తే ఉద్యమాలు ఇంకా రెట్టింపు స్థాయిలో పెరుగుతాయన్న చరిత్ర సత్యాన్ని తెలుసుకొని నడుచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పవన్, హమాలీ యూనియన్ నాయకులు అశోక్, రవి కుమార్, యేసు తదితరులు పాల్గొన్నారు.

మక్తల్ : తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో అసంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ధర్నాలు ఆందోళనలు నిర్వహిస్తున్నది. సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్, సీపీఐ(ఎం) మండల నాయకులు ఎల్లప్పను అక్రమంగా ఈరోజు ఉదయం దాసరి దొడ్డి గ్రామంలో ముందస్తు హౌస్ అరెస్ట్ చేయడం. నిరంకుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. ఈరోజు మక్తల్ మండలంలోని దాసరి దొడ్డి గ్రామంలో సీఐటీయూ, సీపీఐ(ఎం) నేతలను పోలీసులు వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం ఏమి చర్య అని విమర్శించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్టు పైన ప్రభుత్వం దృష్టిపెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

దామరగిద్ద: సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్ సిఐటియు మండల కార్యదర్శి జోషి ని దామరగిద్ద పోలీస్ లు ముందస్తుగా అరెస్ట్ చేసి విడుదల చేశారు..



మక్తల్‌లో..





దామరగిద్దలో..

పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ - నారాయణపేట



కడ కింద మంజూరైన నిధులతో నారాయణపేట జిల్లాలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో జిల్లాల్లోని మద్దూరు, గుండుమల్, కొత్తపల్లి, కోస్గి మండలాల అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై నారాయణపేట, వికారాబాద్ జిల్లాల అధికారులతో వేర్వేరుగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లాలోని కోస్గి, మద్దూర్ మండలాలలో ఇంకా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనుల గురించి సంబంధిత అధికారుల నుంచి పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మద్దూరు, కోస్గి మండలాల పరిధిలో మద్దూరు నుంచి లింగాల్ చేడ్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం, నారాయణ పేట నుంచి మద్దూర్ వరకు రోడ్డు విస్తరణ, కోటకొండ నుంచి మద్దూరు వరకు, రావుల్ పల్లి నుంచి మద్దూరు వరకు బీటీ రోడ్ల నిర్మాణాలు ఏ ఏ దశలో ఉన్నాయని ఆర్అండ్‌బి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుండుమల్, కొత్తపల్లి మండల కాంప్లెక్స్ పనులు ప్రారంభమయ్యాయా లేదా అని సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఆయా మండలాలలో విద్యుత్‌శాఖ పరంగా ఏర్పాటు చేయాల్సిన సబ్ స్టేషన్లు, రోడ్డు విస్తరణ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుత్తు స్తంభాల ఏర్పాట్ల గురించి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించారు. మద్దూరు, గుండుమాల్, కొత్త పల్లి, కోస్గి మండలాల పరిధిలో మిగిలిన అర్హులను గుర్తించి వారికి గృహ జ్యోతిని అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రధాన రహదారి విస్తరణ, అంతర్గత రహదారుల నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మద్దూరు, కోస్గి మండలాల్లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రోడ్ల విస్తరణ పనుల విషయంలో పంచాయతి రాజ్, ఆర్‌అండ్‌బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయత్ రాజ్ శాఖ ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్.ఈ వసంత్ నాయక్, ఈ.ఈ.శ్రీధర్‌రెడ్డి, డి.ఈ.రాములు, విద్యుత్ శాఖ డిఈ. నరసింహారెడ్డి, పీఆర్. ఆర్‌అండ్‌బి ఏఈలు, టీజీ ఎం.ఐ.డి.సి అధికారి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ వారియర్స్ - సైబర్ బాధితులకు అండగా ఉండాలి



- సైబర్ క్రైమ్ ఇంచార్జీ సీఐ గోపాల్

తెలంగాణ - నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ బాధితులకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సైబర్ వారియర్స్‌కి శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాలులో సైబర్ క్రైమ్ ఇన్చార్జ్ సీఐ గోపాల్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న సైబర్‌నేరాలు, ప్రజలు మోసపోతున్న తీరు, నమోదైన కేసులలో ఫ్రీజ్ అయిన అమౌంటు, పోగొట్టుకున్న అమౌంట్ బాధితులకు తిరిగి అందజేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వారిని అడిగి తెలుసుకొని సీఐ వారికి పలు సూచనలు చేశారు. సైబర్ నేరానికి గురైన బాధితుల సమాచారం మీకు తెలిస్తే వెంటనే బాధితులతో 1930 టోల్ నెంబర్‌కు లేదా డయల్ 100కి గానీ,(www.cybercrime.gov.in) ఎన్సీఆర్పీ పోర్టల్‌లో గాని సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన బాధితులకు గోల్డెన్ అవర్ అని ఉంటుందని ఆ సమయంలోపలనే 1930కి సమాచారం ఇస్తే వారి అమౌంట్‌ని ఫ్రీజ్ చేయడం, బాధితులకు అందించడం జరుగుతుందని, సైబర్ వారియర్స్ సైబర్‌నేరం ద్వారా మోసపోయిన డబ్బులను త్వరగా ఇప్పించే విధంగా నూతన పద్ధతిని సైబర్ వారియర్స్‌కు తెలియజేయడం జరిగిందని, పూర్తి అవగాహనతో కోర్టు ద్వారా వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ఇదివరకే సైబర్ నేరగాళ్ల ద్వారా మోసపోయిన వ్యక్తులు ఎవరన్నా ఉంటే వారి డబ్బు బ్యాంకులో ఫ్రీజ్ అయి ఉన్నట్లయితే మీరు వీలైనంత త్వరగా డబ్బులు తిరిగి వచ్చే విధంగా కృషి చేయాలని తెలియజేశారు. ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా తస్మాత్ జాగ్రత్తగా ఉండాలని ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వీలైనంత త్వరగా 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఎస్సై శ్రావణ్ కుమార్, ఐటీ కోర్ రమేష్, పోలీస్ స్టేషన్ లోని సైబర్ వారియర్స్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి నియోజకవర్గ నిరుద్యోగుల పాలిట వరం 'సుంకిరెడ్డి జాబ్ మేళా'

- యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతు అనిల్ గౌడ్,



నవతెలంగాణ -కల్వకుర్తి

ఈనెల 25 న పట్టణంలోని కెసిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్వహిస్తున్న జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్ తెలిపారు. కల్వకుర్తి మండలంలోని యంగంపల్లి, జిల్లెల్ల, మార్చాల, కురుమిద్ద, జీడిపల్లితాండా, జీడిపల్లి వెంకటాపూర్, వెంకటాపూర్ తండా, ఎల్లికట్టతాండా, ఎల్లికట్ట,తోటపల్లి, బెక్కెర గ్రామాలలో సుంకిరెడ్డి జాబ్ మేళా పోస్టర్లను స్థానిక ప్రజలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 25న నిర్వహించబోయే జాబ్ మేళాలో 50కి పైగా కంపెనీలతో పాటు 5000కు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందని, కాబట్టి నియోజకవర్గ నిరుద్యోగులకు, యువతకు సుంకిరెడ్డి జాబ్ మేళా అనేది ఒక వరమని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపే దిశగా సొంత ఖర్చులతో జాబ్ మేళాలు నిర్వహిస్తున్నటువంటి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు నాయకులు తిరుపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవి, శ్రీహరి, జంగయ్యగౌడ్, యాదయ్య, ప్రేమ్ కుమార్, సురేష్, అంజి, రమేష్, ఐలేన్, మల్లేష్, కురుమూర్తి, శంకర్, తిర్పతయ్య మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రైతులు ఉప-మిషన్ పథకంను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-అలంపూర్

50శాతం సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను మహిళ రైతులకు అందజే స్తున్నట్లు మండల అధికారి నాగార్జున రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసా య యాంత్రీ కరణలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరం 2024-25కు గాను మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీ కరణపై ఉప-మిషన్ (ఎస్ఎంఏఎం) పథకం ద్వారా మండల పరిధిలో 2లక్షల 6వేల రూపాయలతో 15 యూనిట్లను, 50 శాతం రాయితీ పై అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా బ్యాటరీ స్ప్రేయర్లు-5, తైవాన్ స్ప్రేయర్లు-5, రోటో వీటర్లు-2, కల్టివేటర్, ఎంబీ ప్లవ్, కేజీవీల్‌లు-3 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ రాయితీని పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదై ఉండాలని, భూమి పాస్‌బుక్, ఆధార్‌కార్డులు కలిగి ఉండాలని, ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మహిళల పేరుతో ఆర్సీ ఉండాలని అన్నారు. ఈ పత్రాలు కలిగిన మహిళా రైతులు ఈ నెల 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గట్టు: మండలం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 2024- 2025 మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పై ఉప -మిషన్ ఎస్ ఎం ఎ ఎం పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్ కేటాయించారు. రెండు లక్షల 72,000 రూపాయలుతో 20 యూనిట్లు మండల పరిధిలో రాయితీపై అందించనున్నారు . బ్యాటరీ స్ప్రేయర్లు 07, రోటవేటర్లు 03, తైవాన్ స్ప్రేయర్లు 07, అంతేకాకుండా కల్టివేటర్, ఎంబి కేజీ వీల్స్ లు 03 ఉన్నాయి.ఈ రాయితీ పొందేందుకు మహిళల పేరు మీద భూమి నమోదు ఉండాలి. భూమి పాసుబుక్, ఆధార్ కార్డ్, ట్రాక్టర్ ఆర్ సి (ట్రాక్టర్కు సంబంధించిన పనిముట్లకు మాత్రమే దరఖాస్తులు ఈ నెల 26 తారీకు లోపల తమ గ్రామాలకు సంబంధించిన మీ వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలన్నారు.ఆసక్తిగల మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని. మండల వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

5

నవతెలంగాణ

జోగులాంబ-గద్వాల

ఆదివారం | మార్చి 23, 2025 | www.navatelangana.com

కొలతలతో సంబంధం లేకుండా కూలీ ఇవ్వాలి

- తెలంగాణ వ్య.కా.స జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు



నవతెలంగాణ - అలంపూర్

ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా కూలి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు అన్నారు. శనివారం అలంపూరు మండల పరిధిలోని బైరాన్‌పల్లి, గుందిమల్ల గ్రామాలలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాజు మాట్లాడుతూ ఉపాధి హామీలు పనిచేస్తున్న కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ.600 ఇవ్వాలని, గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి కూలీలను కొలతల పేరుతో తక్కువ కూలీ ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం నుంచి ఉపాధి కూలీలకు అందాల్సిన వసతులు కల్పించలేదని, బహిరంగ మార్కెట్‌లో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు బారాలను మోయలేని పరిస్థితి ఉందని వాటికి అనుగుణంగా కూలీ పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో కొలతల పేరుతో టెక్నికల్ అసిస్టెంట్లు 100 రూపాయల లోపే కూలీ ఇస్తున్నారని, వీటితో నిరుపేద కుటుంబాలు బతికే పరిస్థితి లేదన్నారు. అలంపూర్, గద్వాల ప్రాంతాలలో కొలతలు వేసి చేయించే పనులు లేవని ఎక్కువ శాతం రైతుల పొలాలలో రాళ్లు, కంప చెట్లు తొలగించడం, కత్వలు కట్టడం, చెరువుల్లో పూడిక తీయడం, స్మశాన స్థలాలలో కంప చెట్లు తొలగించడం వంటి పనులు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కావున కొలతల పేరుతో ఉపాధి కూలీల పొట్ట కొట్టడం అధికారులు మానుకోవాలని కోరారు. అలంపూర్ మండలం గుందిమల్ల గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద అధికారులు ఎంపిక చేశారని, 89 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఇద్దరూ మాత్రమే బేస్మెంట్ లెవెల్ కట్టారని, అధికారుల అనుమతి లేకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినా లబ్ధిదారులు కట్టడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవడానికి అనుమతి ఇస్తూ రూ.5 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 59 మంది ఉపాధి కూలీలకు మొదటి విడతలో రూ.6వేలు వచ్చాయని, కానీ గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు పనులకు పదిమంది మాత్రమే వెళుతున్నారన్నారు. ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్, అధికారులు ప్రయత్నాలు చేస్తున్న క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పట్టించుకోకపోవడం వల్ల ఉపాధి పనులకు ప్రజలు రావడంలేదన్నారు. గత మూడు నెలల నుంచి ఉపాధి హామీ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే ఇవ్వాలని కోరారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక అయిన గ్రామంలోనే పరిస్థితి ఇలా ఉంటే సాధారణ గ్రామాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. బైరంపల్లి గ్రామంలో భూమిలేని నిరుపేద ఉపాధి కూలీలు ఉన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఎవరికి మొదటి విడతలో రావలసిన 6వేలు రాలేదని అన్నారు. బైరాన్‌పల్లి గ్రామంలో ఉపాధి కూలీల బిల్లులు చేస్తామని చెప్పి అందరి దగ్గర 50 నుంచి 100 రూపాయలు వసూళ్లు చేశారని ఆరోపించారు. ఉపాధి కూలీలకు బిల్లులు అందలేదని విమర్శించారు. రుణమాఫీ కానీ రైతుల నుంచి బ్యాంకు అధికారులు బలవంతంగా డబ్బులు కట్టించుకుంటున్నారనిన్నారు. గతంలో గ్రామాలలో ఇందిరమ్మ ప్రజా పాలన పేరుతో గ్రామ సభలు పెట్టి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారని, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలు మంజూరు చేస్తామని ప్రజలకు ఆశ చూపి ఏ ఒక్క వాగ్దానం అమలు చేయడం లేదని విమర్శించారు. ఇందిరమ్మ ప్రజాపాలన గ్రామ సభలలో వార్డు సభలలో ఇందిరమ్మ కమిటీల పేరుతో ఉన్న కాంగ్రెస్ పార్టీ కమిటీల నాయకులు చెప్పిన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతినిరుపేద కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందాలన్నారు. లేనియెడల ప్రజలను చైతన్యం చేసి సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, నరసింహ, అయ్యప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పదో తరగతి పరీక్షలు



నవతెలంగాణ - గట్టు

గట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల సంక్షేమ గురుకుల పాఠశాలతో పాటు మండల పరిధిలోని ఉన్న మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలో రెండవ రోజు పదో తరగతి హిందీ పరీక్షకు సంబంధించి గట్టు మండలంలో గల మూడు పరీక్ష కేంద్రాలలో 498మంది విద్యార్థులకు గాను 495మంది విద్యార్థులు హాజరు అయ్యారు. ముగ్గురు విద్యార్థులు ఆబ్సెంట్ అయినట్లు ఎంఈఓ నల్లారెడ్డి శనివారం ఒక ప్రకటన తెలియజేశారు.

25న సిరసనగండ్ల బ్రహ్మోత్సవాల బహిరంగ వేలం

నవతెలంగాణ-చారకొండ

మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలో రెండో భద్రాదిగా పేరుగాంచిన సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డేరం రాము, ఆలయ ఈవో ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొని వారు డీడీ లేదా నగదు రూపంలో డబ్బును చెల్లించాలి. మార్చి 25న మధ్యాహ్నం 2గంటలకి దేవాదాయ ధర్మ శాఖ, అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నవతెలంగాణ -చారకొండ

బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర పిలుపు మేరకు ధర్నాలో భాగంగా శనివారం చారకొండ మండల బీఆర్‌ఎస్ నాయకులను స్థానిక ఎస్సై శంషుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ నాగయ్య ఆధ్వర్యంలో ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో చారగొండ బీఆర్‌ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ చింతపల్లి చండీశ్వర్ గౌడ్, రైతు సమన్వయ మండల మాజీ అధ్యక్షుడు గజ్జ యాదయ్య, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాజీ గుండె యాదగిరి, మాజీ సర్పంచ్ గుండె జంగయ్య యువ నాయకులు చింతపల్లి రమేష్, కేశముని మధు, మారుపాక మహేష్, ఆరేళ్ల సత్యం, కందికంటి శివ, జెల్లా కృష్ణ, పల్సర్ ప్రశాంత్, చింతపల్లి మధు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.,

కరెంటు కోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రైతన్న

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మండుటెండలు ప్రారంభమవుతున్న సమయంలో విద్యుత్ కోతలు ప్రారంభం కావడంతో వేసిన పంటలకు సరఫరా చేసే కరెంటు సరిపోక పంటలు ఎండిపోతున్నాయని కోడేరు మండల సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పి.రవి అన్నారు. 24గంటల కరెంటు కాస్త దశల వారి కోతలకు స్వాగతం పలుకుతుంది. రైతన్నలు ఏ ఫీడరు ఎప్పుడు వస్తుందా అని బోరు మోటర్ల దగ్గర కాపలా కాసేటందుకు కాలం ప్రారంభమైందన్నారు. వేసిన మొక్కజొన్న పైరు నీళ్ల లేక నిలబడలేక మట్ట గట్టి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యుత్తు సరఫరా అంతరాయం కలగకుండా 24గంటల ఉచిత విద్యుత్తు రైతన్నలకు అందించాలని విద్యుత్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల విద్యుత్తు సబ్ స్టేషన్ ముట్టడి చేపడతామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

కోడేరు మండలం తీగలపల్లి గ్రామానికి చెందిన ఎలకంటి రాములు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం దశదినకర్మ ఉన్నందున శనివారం తీగలపల్లి గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షులు కె.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు రాములు దశదినకర్మ కోసం రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రాములు, దుడుమయ్య, రేణు, గుంత కృష్ణయ్య, చిన్న కృష్ణయ్య కర్రే ఎల్లయ్య, భాల్ రామ్, బొజ్జమ్మ, శేకర్ పాల్గొన్నారు.

ఎవరి జాబ్ కార్డుపై వాళ్లే పని చెయ్యాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ - గట్టు



ఉపాధి పనిలో భాగంగా బలిగెర గ్రామంలో జరుగుచున్న రోడ్డు ఫార్మేషన్ పనులను ఎంపీడీవో చెన్నయ్య పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్కడ కూలీలకు మీకు రూ.300 కూలి పడాలంటే ప్రతి ఒక్కరు కూడా 5 ఫీట్ల వెడల్పు, 5 ఫీట్ల పొడవు, 5 ఫీట్ల లోతు మట్టిని తీసి రోడ్డుపై పరిచినచో ప్రతి ఒక్కరికి కూడా రూ.300లకు తగ్గకుండా కూలి వస్తుందని తెలియజేశారు. ఉపాధిహ మీ పనికి వచ్చేటప్పుడు ఒకరీ జాబ్ కార్డు మీద ఒకరు రాకూడదని అన్నారు. పనికి వచ్చేటప్పుడు బ్యాంకు అకౌంట్ కేవైసీ ఉన్నది లేనిది తెలుసుకొని రాగలరని కూడా తెలియజేశారు. కూలిలందరికి కూడా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను ఆశ వర్కర్ ద్వారా పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఏపీఓ స్వామి, టీఏ సుదర్శనం, మేటి తిమ్మప్ప, ఆశ వర్కర్ల తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గ అక్రమ అరెస్టులను ఖండించండి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహా



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న కార్మిక వర్గ అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం ఛలో హైదరాబాద్ వెళ్ళిన కార్మికుల అరెస్టులను నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, హమాలి, ట్రాన్స్‌పోర్ట్, బీడీ రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మార్చి 21న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమానికి సీఐటీయూ పిలుపునిచ్చిందని తెలిపారు. కానీ ప్రభుత్వం మహా ధర్నా కార్యక్రమానికి వెళ్లనీయకుండా కార్మిక వర్గాన్ని ఎక్కడికక్కడ జిల్లాల్లో అరెస్టు చేసిందని తెలిపారు. చివరికి సీఐటీయూ రాష్ట్ర నాయకత్వాన్ని ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు అనుమతించలేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల నిధులు వారికే ఖర్చు చేస్తామని, హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఉచిత బస్సు ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని, బీడీ కార్మికులకు రూ.4వేల భృతి చెల్లిస్తామని తదితర అనేక హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిందని తెలిపారు. కార్మిక వర్గం కొత్త కోరికలు కోరడం లేదని ప్రభుత్వం ఇచ్చిన హామీలనే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. హామీలను అమలు చేయలేని ప్రభుత్వం, సమస్యలను పరిష్కరించాలని పోరాడుతుంటే కార్మికుల ఇళ్లకు వెళ్లి అర్ధరాత్రి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏడవ హామీగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. హామీలను అమ లు చేయకుండా కార్మిక వర్గాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూసిన గత ప్రభుత్వానికి ఏ గతి పట్టిందో కాంగ్రెస్ పార్టీ తెలుసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి వారికి ఇచ్చిన హామీల అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కార్మికులు సిద్ధమవు తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న, సీఐటీయూ మండల కన్వీనర్ రాజేష్, కార్మికులు హరికృష్ణ, శేఖర్, దౌలమ్మ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడొద్దు

- జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు
- బెంట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా
- మోసపూరిత ప్రకటనలు, నమ్మొద్దు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడినా, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు హెచ్చరించారు. జిల్లాలో యువత ఆన్‌లైన్ బెట్టింగ్‌కు వెళ్లకుండా ఉండాలనీ, అందుకు యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్‌లైన్‌లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అవగాహన లేక అత్యాశకుపోయి ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బందవుతుంది. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మరి అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నరని, ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని, వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్‌లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది. ఫెక్ లింక్స్‌తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

చెక్ డ్యామ్ నిర్మాణం ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

భవిష్య భారత్ ఎల్‌టీఐ మినీ ట్రీ ఫౌండేషన్ వారి సహకారంతో పెంచికలపాడు గ్రామంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేసిన దానిని శనివారం రైతులు ప్రారంభించారు. సీఓ హాలింపాషా మాట్లాడుతూ నీటి దినోత్సవం అనేది ఐక్యరాజ్య సమితి యూఎన్ వార్షిక ఆచార దినోత్సవం మార్చి 22న నిర్వహించబడుతుంది. ఇది మంచినీటి ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. మంచినీటి వనరుల స్థిరమైన నిర్వహణ కోసం వాదించడానికి ఉపయోగిస్తారన్నారు. 1993 నుంచి ఐక్యరాజ్య సమితి మద్దతుతో ఈ కార్యక్రమం జరుపుతున్నారు. ప్రపంచ నీటి దినోత్సవం యొక్క లక్ష్యాలు ప్రపంచవ్యాప్తంగా నీటి కొరతను ఎదుర్కోవడానికి అవగాహన కల్పించడం నీటి వనరులు స్థిరమైన నిర్వహణ కోసం పాటుపడడం సురక్షితమైన తాగునీరు పరిశుద్ధ మనందరికీ అందుబాటులో తీసుకురావడానికి మద్దతు ఇవ్వడం పెంచికలపాడు గ్రామంలో నిర్మించడం వల్ల రైతులకు వర్షాకాలం నీళ్లు భూగర్భ జలాలు పెరిగి రైతులకు మేలు జరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేయాలని పెంచికలపాడు గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రైతులు మబ్బురాళ్ల శివప్ప, గోవిందు, మల్లయ్య, జమన్న, సతీష్, ఉరుకుందూ, కోటన్న, శారదా, లక్ష్మి, పద్మ, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి అరెస్టులు



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో శనివారం అసెంబ్లీ ముట్టడిలో భాగంగా జిల్లా కో- ఆర్డినేటర్ కురువ పల్లయ్య, టౌన్ మాజీ ప్రెసిడెంట్ కుర్వ వీరేష్, జోగులాంబ దేవాలయ మాజీ ధర్మకర్త రమేష్ బాబు, వాబానగిరి రాజులను అరెస్టు చేసి ఐజ మండల పోలీస్ స్టేషన్‌కీ తరలించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ అక్రమ అరెస్టుల వల్ల పాలన కొనసాగిం చలేరన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేక అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.


దొరకని కార్మికుల ఆచూకీ


- కొనసాగుతున్న సహాయక చర్యలు
- శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని, దోమలపెంట, ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, కలెక్టర్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ ఉన్నతాధికారులు, సహాయక బందాల ఉన్నతాధికారులతో, టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలపై, తీసుకోవాల్సిన భద్రత ప్రమాణాలను విశ్లేషించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల పరిస్థితులను అనుసరించి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక పనులకు ఆటంకంగా ఉన్న ఊట నీటిని అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల సూచనలను పాటిస్తూ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న బందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచుతున్నట్లు, ప్రమాదంలో చిక్కుకున్న వారు ఉంటున్నట్లు తెలిపారు. గుర్తించిన ప్రదేశంలో స్టీలును, మట్టిని, సహాయక బందాలు పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలు ప్రతి రోజు 5 షిఫ్టులుగా కొనసాగుతున్నాయని, ఉదయం 7 గంటలకు, 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, రాత్రి 7 గంటలకు, 11 గంటల షిఫ్టుల్లో, ప్రత్యేక సహాయక బందాలు నిరంతరాయంగా పనిచేయిస్తున్నారని వివరించారు. టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 30 రోజులుగా ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా 5 షిఫ్టులుగా పనిచేస్తూ, ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని, స్టీల్, బండరాళ్లను తొలగిస్తూ సహాయక చర్యలలో పాల్గొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహాయక బందాలను తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, అధికారులను అభినందించారు. సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు, కల్నల్ సురేష్, కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్ ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, జీఎస్‌ఐ అధికారులు తప్లీయాల్, భట్టాచార్య శైలేంద్ర, లక్ష్మణ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్‌డీఆర్‌ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హెూల్ మైనర్స్, అన్వి రోబోటిక్స్, కడావర్ డాగ్ స్క్వాడ్, జేపీ, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





నీటి పొదుపు భవిష్యతుకు మేలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

నీటిని పొదుపుగా వినియోగించుకోవడం ప్రతి ఒక్కరం అలవాటుగా చేసుకుంటే భవిష్యతు తరాలకు మేలు జరుగుతుందని నాగర్‌కర్నూల్ జిల్లా భూగర్భ జలశాఖ అధికారి లింగస్వామి అన్నారు. బిజినపల్లి మండలంలోని నంది వడ్డెమాన్‌లోని రైతు వేదికలో శనివారం అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా నీటి ఆవ శ్యకత, నీటి సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. రైతులు తక్కువ నీటి వినియోగం వంటలను సాగు చేయాలని అన్నారు. ప్రధానంగా ఆరుతడిలో వరిసాగు చేపటితే తెగుళ్ల బెడద తగ్గడంతో పాటు మంచి దిగుబడి. వస్తుందని తెలిపారు. కిలో వరి పండించేందుకు సరాసరి 2500 లీటర్ల నీటి నుంచి 3వేల లీటర్ల నీటిని వాడుకోల్సి వస్తుందన్నారు. నీటి వృథాను అరికట్టి అవసరం మేరకు వినియోగించుకుంటేనే భవిష్యత్ తరాలకు మంచి నీటిని పుష్కలంగా అందించగలమన్నారు. వర్షపు నీటి ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచు కోవాలని సూచించారు. ఇంటింటికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరించారు. అంతకు ముందు నీటిపొదుపు గురించి వివరించి విద్యార్థులకు ప్రోత్స హాక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా భూగర్భ జలశాఖ అధికారి పరమేష్, ఏవో నీతి రెడ్డి, ఏఈవో మధు, ఎస్బిఆర్‌ఓ కార్యదర్శి కురుమ య్య, పి.అరుణ, హెచ్‌ఎం హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ స్వామినాథన్ కమిషన్‌కు చట్ట బద్ధత కల్పించాలి

- ఏం.బాల నరసింహ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : డాక్టర్ స్వామినాథన్ కమీషన్‌కు చట్టబద్ధత కల్పించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని లక్ష్మణ చారి భవన్‌లో శనివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మూడో మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను దగా చేస్తున్నాయని రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోకపోగా రైతులను నట్టేట ముంచేటటువంటి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను ప్రయత్నం చేస్తుందని వాటిని అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సంవత్సరం పొడవున ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసి ప్రభుత్వ మెడలు వంచి నల్ల చట్టాలను వెనక్కు తీసుకునే విధంగా పోరాడాయని ఇదే స్ఫూర్తితో రాబోయే కాలంలో రైతుల కోసం ఉద్యమం చేయాలని అదేవిధంగా రైతులకు సబ్సిడీ ద్వారా ఇచ్చే వ్యవసాయ పరికరాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు సమకూర్చకుండా రైతులను మోసం చేస్తున్నారని, రైతులపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే కనీసం మద్దతు ధర, స్వామినాథన్ కమిషన్‌కు చట్ట బద్ధత కల్పించి ఈ పార్లమెంటు సమావేశంలోనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులకు విత్తనాలు ఎరువులను సబ్సిడీ ద్వారా గవర్నమెంట్ సరఫరా చేయాలని ఆయన కోరారు. వార్ల వెంకటయ్య రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం లేదని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా రైతు డిక్లరేషన్ పేరిట ఎకరాకు రూ.15వేలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12వేలు ఇస్తామని అది కూడా ఖరీఫ్ సీజన్ అయిపోయి రబీ సీజన్ కూడా అయిపోయే దశలో ఉన్నా కూడా ఇప్పటికీ సక్రమంగా రైతు భరోసా నిధులు అందక రైతులు వ్యాపారుల దగ్గర అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రైతు భరోసా నిధులను విడుదల చేసి ఆదుకోవాలని, అదేవిధంగా రైతు రుణమాఫీ ఇంకా పూర్తిస్థాయిలో అమలు కాలేదని అధికారులు గ్రామాలలోకి వెళ్లి రైతు రుణమాఫీ కానీ రైతుల సమాచారం సేకరించి రుణమాఫీని వెంటనే చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణాజీ, బాలమురళి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, యేసయ్య, శంకర్ గౌడ్, బిజ్జా శ్రీనివాసులు, గోపాల్, బండి లక్ష్మీపతి, భరత్, శివ శంకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని రక్షించు ప్రకృతిని ప్రేమించు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారమని, నీరు ఎక్కడ ఉంటే అక్కడ ఆహ్లాదం వెల్లివిరుస్తుందని బీసీ సంఘం నాయకులు గంగన మోని శివ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో 2010-11 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గంగన మోని శివ మాట్లాడుతూ ఇప్పుడు మనం సంరక్షించే ఒక్కొనీటి బొట్టు భవిష్యత్తు అవసరాలను తీరుస్తుందన్నారు. వృధాగా పోయే వర్షపు నీటిని ఒడిసి పట్టి అట్టి నీటిని సంరక్షించుకుంటే భూగర్భ జలసంపద పెరుగుతుందని వివరించారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఐదేళ్లుగా ప్రయాణికులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శాశాని సంతోష్ జాజాల ఆంజనేయులు శీర్ణం పరమేష్ రాములు, జానీ ప్రసాద్ భాస్కర్ రెడ్డి, వీరస్వామి రమేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.